# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www. tfasnj.org http://www.TeluguJyothi.com January - February 2014




"దేవదాస్" దేవదాస్ (1953)



శ్రీ. అక్కినేని నాగేశ్వర రావు (1923 - 2014)



శ్రీమతి అంజలీ దేవి (1927 - 2014)



"సీతా దేవి" లవకుశ (1963)

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome   Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
**609-275-9688**

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
**609-303-0571**

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

**సంపుటి**: 31 **సంచిక:** 1

**జనవరి – ఫిబ్రవరి** 2014



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
*54 Erie Ave*
*Rockaway, NJ 07866*
*(973) 983-0596*
*president@tfas.net*

**Vice-President**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*vicepresident@tfas.net*

**Secretary**
***Srinivasarao Gandi***
*208 Margaret Ct.*
*South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*secretary@tfas.net*

**Treasurer**
***Suresh Makam***
*13 Alexis Lane*
*Edison, NJ 08820*
*(732) 494-1370*
*treasurer@tfas.net*

**Annual Events**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*events@tfas.net*

**Youth Services**
***Kanaka Tatikola***
*(908) 720-5050*
*youth@tfas.net*

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
*(908) 251-5330*
*membership@tfas.net*

**IT Services**
***Satya Nemana***
*(732) 762-7104*
*info@tfas.net*

**Community Affairs**
***Ramesh Chandra***
*(732) 900-2109*
*community@tfas.net*

**Advisors**
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08807 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala** *Production Support*; **Radha Kasinadhuni** - *Essays & Community News;* **Syamaladevi Dasika** - *Stories;* **Dr. Vaidehi Sasidhar** – *Poems.* **Kanaka Tatikola** *and* **Vasant Naidu Tanna** *representing TFAS Board of Trustees.*


విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| తెలుగు పాట డా. వడ్డేపల్లి కృష్ణ | 5 |
| హీరో"దాత్తుడు "అక్కినేని" | 8 |
| "వెండి తెర సీత" – శ్రీమతి అంజలీ దేవి | 8 |
| భారతంలో "ఎంత ఘాటు ప్రేమయో ..." కాశీనాథుని రాధ | 9 |
| "దేశీ సూషీ కమామూషీ" ఊటుకూరి వి. కుమార్ | 13 |
| కాకమ్మ కబురు భావరాజు భారతి | 19 |
| సత్యం మందపాటి కథలు డా. కళ్యాణ్ కుమార్ | 21 |
| భయం భయం దివాకర్ల బాలచంద్రిక | 29 |
| అవేకళ్ళు డా. గిరిజా శంకర్ | 30 |
| అందరికి ఇళ్ళు డా. గవరసాన సత్యనారాయణ | 35 |


కవర్ పేజీ: **"మరుగయిన తెలుగు తెర వేల్పులకి స్మృత్యంజలి"**

## మా మాట

"కాలం ఎంతటి వాళ్లనయినా తనలోకి తీసుకుపోతుంది". తెలుగు ప్రేక్షకుల అభిమాన హీరో నట సామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు,అలనాటి హీరోయిన్, వెండితెరసీతగా పేరొం దిన శ్రీమతి అంజలీదేవి కీర్తిశేషులవడం తెలుగు వాళ్ళకి పెను బాధాకరం. వీరిద్దరి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వీరికి తెలుగు జ్యోతి స్మృత్యంజలి ఘటిస్తోంది.

ఉత్తర అమెరికాలో ప్రసిద్ధిచెందిన రచయితలు,కవులు, గాయ కులు మరియూ కళాకారులూ ఎందఱో వున్నారు. మనం ఎప్పుడూ ఇండియాలో వున్న వారిగురించో లేకపోతే పూర్వ రచయితల గురించో వింటూంటాం, చదువుతుంటాం. అయి తే మన సమకాలికులు, మనకి అందుబాటులో వున్న రచయి తలు, కవుల గురించి తెలుగు జ్యోతిలో ప్రచురించాలని సంకల్పించాం. ముందుగా గత నాలుగు దశాబ్దాలుగా రచనలు చేస్తూ కొడవగంటి , ముళ్ళపూడి వంటి వారి సరసన చేర్చదగ్గ రచయత శ్రీ మందపాటి సత్యం గారి సాహిత్య పరిచయం డా. కళ్యాణ్ కుమార్ గారి రచన "భారతీయ సమాజాన్ని ప్రశ్నించే సత్యం మందపాటి కథలు" ప్రచురిస్తు న్నాం. శ్రీ సత్యం గారి రచనల గురించి, వారి సాహిత్యం గురించి ఆసక్తి వున్న వారు వారిని సంప్రదించదలచుకుంటే నాకు తెలియ చేయండి. వారి వివరాలు మీకు తెలుప గలను.

భారత దేశంలో ఇకపైన ప్రతీ ప్రవేటు సంస్థ కూడా వారి లాభా ల్లో రెండు శాతం ప్రజోపయోగ సామాజిక కార్యక్రమలమీద ఖర్చు పెట్టాలని శాసనం చేసినట్లు తెలుస్తోంది. ప్రైవేటు సంస్థలకి ఈ విషయంలో తగిన అనుభవం గాని లేదా ఈ విషయాల్లో చాకచక్యం వున్న వారుగాని లేరన్నది అందరికీ తెలుసున్నదే. ఈ నేపద్యంలో ఈ దేశంలో వున్న ఎన్నారైలు, పిఐఒలు, ఓసిఐలు ఈ విషయంలో ఇండియాలో మన వాళ్ళకి ఎల్లా సహాయం చే యగలరన్నది మన ముందున్న ప్రశ్న. హైస్కూలు స్థాయి నుంచి మన యువతరం ఈ దేశంలో సమాజసేవలో పాలుపంచు కుంటారు. వీళ్ళ అనుభవం ఈ విషయం లో ఏ విధంగా అక్కడి కుర్రాళ్ళకి వుపయోగ పడగలరన్నది కూడా ఆలోచించ దగ్గ విషయం. మనం ఏమీ చెయ్యకపోతే అవకాశానికి ఎదురుచూసే రాబందులూ, గుంటనక్కలూ ఈ నిధుల్ని గుట కాయస్వాహా చేస్తారన్నది నిర్వివాదాంశం. ఈ విషయాల గురించి మనం ఆలోచన చేయడం మంచిది.

ఇకపోతే భారతంలోప్రేమ కథల గురించి కాశీనాథుని రాధ, స్వయం పాక కళ గురించి విజ్ఞాన్ కుమార్ , ఫేస్ బుక్ కబుర్లతో భావరాజు భారతి, గిరిజా శంకర్ గారి "అవే కళ్ళు" కథలూ, మన పల్లెల్లో అంద రికీ ఇళ్ళు ఎలా ఇవ్వాలి అన్న ఆలోచనలతో డా. గవరసాన మీ ముందుకొస్తున్నారు . చదివి ఆనందించండి ... ఆపైన ఆలోచించండి .

భవదీయుడు దివాకర్ పేరి


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*


Stephen R. Shapiro, MD
Lawrence S. Kluger, MD
Jeffrey S. Unger, MD
Surya P. Irakam MD FACP, FACG
Robert S. Wiesen, MD
Gastromed Healthcare, P.A.
Excellence in Gastroenterology
PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:
• Abdominal Pain Evaluation
• Acid Reflux & Ulcer Treatment
• Liver Disease Treatment & Evaluating
• Colon Cancer Screening
• Gastrointestinal Bleeding Management
• Hemorrhoid & Fissure Treatment
• Irritable Bowel Syndrome
• Ulcerative Colitis & Crohn's Disease
• Gallstones & Gall Bladder Disease
• Pancreatic Diseases
www.gastromedhealthcare.com
Gastromed@aol.com
286 East Main Street, Somerville, NJ
(908) 231-1999
515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420
203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639
1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and Members,

మీ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

Hope you are all keeping warm as the temperatures dip to sub-zeros. We are also starting our preparation for Jan 2014 Trimurthy day programs and Ugadi Prgrams. I along with the rest of the trustees thank you your support and request you to attend all the Programs and make them a Grand success.

Details can be found on http://www.tfasnj.org

General Elections for the Board Of Trustees for term 2014-2016 are underway and I request all members to exercise their voting rights. Good luck to all Nominees.

Sincerely,

Manju Bhargava, TFAS President

---

## తెలుగు పాట

**డా. వడ్డేపల్లి కృష్ణ**

***(జులై – ఆగష్టు 2013 సంచిక తరువాయి)***

**నిర్వచనం:** మొత్తానికి తాళం - లయ తప్పకుండా రాగయుక్తంగా పాడగలిగే లాలిత్యపూరితమైన భావగీతం లలితగీతమని స్థూలంగా నిర్వచించవచ్చు. ఇక లలితగీతంతో పాటు తాళం - లయ గూర్చి కూడా వివరంగా తెలుసుకుందాం.

- **లలితగీతం మొదటి ప్రధాన లక్షణం, గేయంగా ఉండటం.**

గేయమంటే పద్యాల మాదిరి గణాలతో కాకుండా మత్రా గణనాదుల తో నడిచేది. గేయం ద్విపదలా రెండేసి పంక్తులకు యతి లేక ప్రాసయతితో సాగిపోతుంది. 4,6,8, 10,12 ఇలా సమసంఖ్యలోనే ఉంటుంది. ప్రతి పంక్తిలో ఒకే విధమైన మాత్రాచ్ఛందస్సు పాటింప బడుతుంది. కాల పరిమాణం మీద ఆధారపడేది మాత్రాచ్ఛం దస్సు, లేక మాత్రా సంఖ్య నియతంగా ఉండేది మాత్రాచ్ఛందస్సు అని చెప్పవచ్చు.

**మాత్ర:** మాత్రాశబ్దం మా (మాఙ్ట్, మానే) ధాతువు నుంచి నిష్పన్న మైనది. మాత్ర అంటే రెప్పపాటు కాలమని అర్థం. "నిమేషోన్మే షాభ్యాం అన్యతరేణ తులితః కాలః మాత్రా" **10** అని ఛందశ్శాస్త్రా లలో చెప్పిన నియమం. చిటిక వేయడానికి పట్టే కాలాన్ని ఒక మాత్రాకాలం అంటారు. లఘువులు లేక హ్రస్వాక్షరాలన్నీ ఏక మాత్రికాలు.గురువులు లేక దీర్ఘాక్షరాలన్నీ ద్విమాత్రికాలు. ప్లుతాక్షరాలు త్రిమాత్రికాలు; అంటే దీర్ఘాక్షరాల్ని మరొక మాత్రా కాలం సాగదీస్తే ఏర్పడేవి. వీటినే లఘువు = I; గురువు = U; ప్లుతము = UI గుర్తులతో చూపించవచ్చు.

ఉదాహరణకు గురజాడ దేశభక్తి గీతాన్ని ఇలా చూపవచ్చు.

దేశమును ప్రేమించుమన్నా = 14
U I I I    U U I U U

మంచి    అన్నది    పెంచుమన్నా = 14
U I    U I I    U I U U

వొట్టి    మాటలు    కట్టి పెట్టోయ్ = 14
U I    U I I U I U U

గట్టి    మేల్    తల పెట్టవోయి = 13
U I    U    I I U I U I I

పై గీతంలో మొదటి మూడు పంక్తుల్లో 14 మాత్రలుండగా 4వ పంక్తిలో 13 మాత్రలే కనిపిస్తున్నాయి. అయితే 'తలపెట్టవోయీ లోని చివర్లో వో..యి! అని 'వో' ను 2 మాత్రలకు గాక 3 మాత్రలకు సాగదీస్తే 4వ పంక్తి కూడా 14 మాత్రలతో సమంగా ఉంటుంది. అంటే ఇందులో 'వో' అనే దీర్ఘాక్షరం మరో లిప్తకాలం పొడిగించబడి ప్లుతమైంది. మొదటి రెండు పంక్తుల్లో యతి లేదు. కాని అంత్య ప్రాసమున్నది. కింది రెండు పంక్తుల్లో ప్రాస పాటించబడింది. (వొట్టి - గట్టి). లలితగీతాలలోని మొదటి ప్రధాన లక్షణమైన గేయగుణం పై గీతంలో రూఢి అవుతోంది.

- **రెండవ లక్షణం లయ - తాళం కలిగి ఉండటం.**

**లయ** : గీతం/గేయం తాళ లయానుగుణంగా నడుస్తుంది. 'లయ' గీతానికి జీవం. లయ తాళాలను గురించి సంగీతశాస్త్ర గ్రంథాలలో సూక్ష్మవివేచనం చేయబడింది. "లయ సహజ సిద్ధమై నది. తాళము కళాధర్మముగా లయనుండి వర్ధిల్లినది. తాళం శాస్త్రం తెలిసినవారే సంప్రదాయాన్ననుసరించి చూపగలరు. కాని లయ మాత్రం సాధారణంగా అందరూ చేతులు తట్టిగాని, తప్పెట తట్టిగాని చూపగలరు. తాళానికి మొదటి మెట్టు లయ. అది త్ర్యస్ర , చతురస్ర , ఖండ, మిశ్ర, సంకీర్ణ గతులలో నుండును" **11** అని డా. గిడుగు సీతాపతిగారు నిర్వచించారు.

**తాళం:** సంగీతరత్నాకరకారుడు తాళాధ్యాయం లో తాళశబ్ద వ్యుత్పత్తిని, అర్థాన్నీ ఈ విధంగా వివరించాడు. "తల ప్రతిష్ఠాం" అనే ధాతువు ప్రయోగంవల్ల తాళ శబ్దం పుట్టింది. ఈ తల ధాతువు ప్రతిష్ఠార్థతం కావడంవల్ల నృత్య,గీత వాద్యాలు తాళంలో ప్రతిష్ఠిత మైనవి. హస్త ద్వయ సంయోగ వియోగాలు కలిగి దశ ప్రాణాత్మకమైన కాలమే తాళం. కాలం-క్రియ-మాసం ఈ మూడూ చేరి ఏకకాలంలో కలుగుతున్నప్పుడు తాళం ఉత్పత్తి అవుతుంది. లక్షణాదికం కాలం. కొట్టబడిన రెండు వస్తువుల చేరిక క్రియ, క్రియల మధ్య ఉండే విశ్రాంతి కాలం మానం"**12** తాళం సంగీత కాలాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడే ఒక ప్రమాణం అని చెప్పుకోవచ్చు. సామాన్యంగా రసజ్ఞులు ఏ పాటనైనా వింటున్నప్పుడు చేతితో చిటిక వేయడమో, గాయకులు పాడే సమయంలో తొడపై తాళం వేసుకోవడమో చేస్తుండటం మనం చూస్తూనే ఉంటాం. అంటే తాళం పాటల గతుల్ని తెలియ జేస్తుంది. అట్టి తాళాల పట్టికను డా. గిడుగు సీతాపతిగారిట్లు తమ "తెలుగులో ఛందోరీతులు" లో ప్రకటించారు.

**తాళముల పట్టిక**

| సప్త తాళములు అందలి భాగములు | (5) జాతులు త్ర్యస్ర ( 3) మూడు మాత్రలు | చతురస్ర (4) నాలుగు మాత్రలు | ఖండ(5) ఐదు మాత్రలు | మిశ్ర(7) ఏడు మాత్రలు | సంకీర్ణ (9) తొమ్మిది మాత్రలు |
|---|---|---|---|---|---|
| ఏక తాళము 1 | 3 | 4 | 5 | 7 | 9 |
| రూపకము 01 | 2+3 = 5 | 2+ 4 = 6 | 2+5 = 7 | 2+7 = 9 | 2+9 = 11 |
| త్రిపుట 100 | 3+2+2 = 7 | 4+2+2 = 8 | 5+2+2 = 9 | 7+2+2 = 11 | 9+2+2 = 13 |
| మఠ్య 101 | 3+2+3 = 8 | 4+2+4 = 10 | 5+2+5 = 12 | 7+2+7 = 16 | 9+2+9 = 20 |
| జంపె 100 | 3+1+2 = 6 | 4+1+2 = 7 | 5+1+2 = 8 | 7+1+2 = 10 | 9+1+2 = 12 |
| అట 1100 | 3+3+2+2 = 10 | 4+2+4+2+2 = 12 | 5+5+2+2 =14 | 7+7+2+2= 18 | 9+9+2+2=22 |
| ధ్రువ 1011 | 3+2+3+3 = 11 | 4+2+4+4 = 14 | 5+2+5+5 =17 | 7+2+7+7= 23 | 9+2+9+9=29 |

పై పట్టికను బట్టి గ్రహించవల్సిన విషయాలు

1) ఏక తాళం గతిని మాత్రమే తెలియ చేస్తుంది.

2) వెరసి 5 మాత్రల ఖండజాతి ఏకతాళమందు, త్ర్యస్ర జాతి రూపకమందు కలవు. 'నినుదలతు' అనే పదమును త్ర్యస్ర జాతి రూపక మనేదాన్ని, ఖండజాతి ఏకతాళమని చెప్పవచ్చు. వెరసి 6 మాత్రలు గలవి. చత్రురస్ర జాతి రూపకంలోనూ, త్ర్యస్ర జాతి జంపెలోనూ, రెండు ఆవృతులు గల త్ర్యస్ర, జాతి ఏక తాళంలోనూ ఉన్నాయి. ఎట్టి సాహిత్య పదాలకు ఏది ఎక్కువ శ్రావ్యంగా ఉంటుందో గ్రహించి తాళగతిని నిర్ణయించుకోవాలి.

**ఉదా: శ్రీరామా, రఘురామా,**

**రామునితో చిలుకలతో నీ పలుకులు....**

ఈ పల్లవి చతురస్ర జాతి రూపకతాళం (2+4) లో చక్కగా నడుస్తుంది. అలాగే '**చిలుక పలుకు, చిల్కలతో చిలకలతో నీవు సదా లేదనియో....**' త్ర్యస్ర జాతి జంపెలోను, ఏకతాళంలోను త్ర్యస్రగతిలో నడుస్తుంది. " హరే రామ హరే రామ **|** రామ రామ హరే హరే || .. " ఇది త్ర్యస్రగతి ఏకతాళంలోనే చక్కగా నడుస్తుంది.

3) వెరసి 7 మాత్రలు ఉన్నవి మిశ్రజాతి ఏకతాళంలోనూ అంటే మిశ్రగతి (3+4)లోనూ, ఖండజాతి రూపకం(2+5)లోనూ త్ర్యస్ర

జాతి త్రిపుట (3+3+2)లోను, చతురస్రజాతి జంపె (4+1+2) లోను ఉంటుంది, ఏది ఎక్కువ ఉపయుక్తంగా ఉంటే దానినే గ్రహించాలి.

**లలితగీత లక్షణ నిర్దేశం**

పద్యంలో పాదం (చరణం) అంటే ఒక పంక్తి అనే అర్థం ఉంటే, గీతంలోని చరణానికి మాత్రం నాలుగు పంక్తులనే అర్థం ఉంది. ఇది గమనించాల్సిన విషయం. ఈ విధంగా లలితగీతానికి రేఖా మాత్రం గా ఒక లక్షణాన్ని ఏర్పరచవచ్చు.

- "పల్లవి -చరణాల గేయత్వం, లాలిత్యంతో తాళ - లయ సమన్వితమై పరమార్థ లక్ష్యం గలది లలితగీతం" అని స్థూలంగా నిర్వచించవచ్చు.

ఉదాహరణగా దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ఈ కింది గీతాన్ని చూపించవచ్చు.

రామచరణం రామచరణం!
రామచరణం మాకు శరణం!
మాకు చాలును మౌని మస్తక
భూషణం శ్రీరామ చరణం! ||రామ||
రాగమై ఈ బ్రతుకు చెడి రా
రాయైన వేళల రామచరణం!
మూగయై పెను ధూళి పడి మ్రో
డైన వేళల రామచరణం!||రామ||
కోతియై ఈ మనసు నిలకడ
కోలుపోతే రామచరణం!
సేతువై భవ జలధి తారణ
హేతువైతే రామచరణం! ||రామ||

లలితగీత లక్షణాలలో మొదటిదైన పల్లవి-చరణాల గేయత్వం ఇందులో కనిపిస్తోంది. రెండవదైన లాలిత్య లక్షణం తెలుస్తోంది. మూడవది రచయిత దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ఏకకర్తృత్వాన్ని చాటుతోంది.

- **నాలుగు తాళలయ సమన్వితం.**

"రామచరణం రామచరణం" అనే మొదటి నాలుగు పంక్తులు పల్లవిగా,మిగతావి చరణాలుగా సాగిపోయినట్లు స్పష్టమవుతుంది. సామాన్యంగా 3,4 చరణాలతో ముగియాల్సిన ఈ గీతం పది చరణాల వరకు విస్తరించింది. రామాయణమంతా రమ్యంగా చెప్పడానికి 3,4 చరణాలు చాలలేదు. అందుకే కవి 10 చరణాల వరకు పారవశ్యంతో రచన చేశాడు. అయినా మనం అవసరం మేరకే పరిగ్రహించే వీలుంది. పల్లవి చరణాలన్నీ 14 మాత్రం గేయం గా మిశ్రగతి (3+4)లో 'రామ + చరణం' గా విరుగుతూ చక్కగా నడిచింది. పైన ఉదాహరించిన తాళముల పట్టిక ఆధారంగా ఈ గీతాన్ని మిశ్రజాతి ఏకతాళంగా (రామచరణం) లేక ఖండజాతి రూపకతాళంగా (రా+మచరణం) లేక త్ర్యస్రజాతి త్రిపుట తాళంగా (రామ+చర+ణం)నూ పాడుకునే వీలుంది. కాని మిశ్రజాతి ఏకతాళంలోనే పై గీతం పాడుకుంటె అర్థవంతంగానే కాకుండా అందంగా ఉంటుంది.

- **అయిదవ లక్షణం పరమార్థ లక్ష్యం.**

రామాయణ ముఖ్య ఘట్టాల్ని వర్ణిస్తూ శ్రీరామచరణం మహత్వాన్ని కీర్తించడమే దీని పరమార్థ లక్ష్యం. అది ఈ గీతంలో చక్కగా నెరవేరింది. కాని చివరి చరణంలోని చివరి పంక్తిలో మాత్రం '...నుండి రాలిన మధుకణం ..'లో 14 మాత్రలకు బదులుగా 12 మాత్రలే ఉన్నాయి. అయినా '....ణం..' అంటూ అంతంలో రాగాలాపనతో రెండు మాత్రల పూరణ జరుగుతుంది.

ఇలా ప్రతిపాదించిన లలితగీత లక్షణాలన్నీ పై గీతంలో ప్రతిబింబిస్తున్నాయి. కాబట్టి పైన పేర్కొన్న వాటిని లలితగీత లక్షణాలుగా నిర్దేశించవచ్చు.

(తరువాయి వచ్చే సంచికలో)

చిలకజోస్యం చెప్పేవాడి మీద మండిపడిపోతున్నాడు జగన్నాథం "ఏం జ్యోతిష్యమండీ మీ బొంద! త్వరలో నేనొక ఇంటివాడినౌతానన్నారు. సంవత్సరం తిరిగినా పెళ్ళి కాలేదు సరి కదా అప్పులెక్కువై ఉన్న రెండు ఇళ్ళలో ఒక ఇల్లు అమ్మి వేయవలసి వచ్చింది" అన్నాడు. "మరింకేమండీ! ఇప్పుడు మీరు ఒక్క ఇంటివారే కదా! నా జ్యోతిష్యాన్ని తిడతారేం?" అన్నాడు జ్యోతిష్కుడు.

*తెలుగు జ్యోతి ప్రకటనదారులను ప్రోత్సహించండి ! ఆర్థిక పరిపుష్టి కి సహకరించండి !!*

## హీరో"దాత్తుడు "అక్కినేని"



"నాకు కాన్సర్ అంటున్నారు. మీరేం భయపడకండి. జరిగేది జరుగుతుంది. రెండుసార్లు మృత్యువుని జయించాను.మీ ఆశీస్సులతో నేను మృత్యువుని జయిస్తాను. హట్రిక్ కొడతాను " అంటూ గత సంవత్సరం డిసెంబర్ లో మీడియా వాళ్లని పిలిచి, వాళ్ల ద్వారా తన అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు ధైర్యం చెప్పి న "ధీరోదాత్తు"డైన హీరో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తిరిగిరాని దూరాలకు పయనమయి వెళ్ళిపోయారు. డెబ్బయవ దశకంలో రెండుసార్లు హార్ట్ సర్జరీ జరిగాక, మంచి ఆరోగ్యపు అలవాట్లతో చివరిదాకా చెక్కుచెదరని ఆరోగ్యంతో, మనోనిబ్బరంతో తెలుగు ప్రేక్షకులకి "హీరో" గా నిలచిపోయిన నటదిగ్గజం కూలిపోయింది. ఎదో మొదట్లో ఓ పదేళ్ళు "మూకీ" యుగాన్ని వదిలేస్తే "తెలుగు టాకీ"సుకి ప్రత్యక్షసాక్షిగా నిలచిన అక్కినేని నాగేశ్వరరావు "ఇక సెలవంటూ" బహుదూరాలకి తరలిపోయారు. అక్కినేని తన నటన తోనే కాదు, తన ప్రవర్తనతో, హుందాతనంతో, ముఖ్యంగా తన స్ఫూర్తిదాయకమ యిన మాటలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరి వాడయ్యారు. 1944 లో "ధర్మపత్ని " చిత్రం తో తెరగేట్రం చేసిన నాగేశ్వర రావు తన చివరి చిత్రమయిన "మనం" వరకూ ఏంతో చలాకీగా తన వయసుకు తగిన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించారు. ఎన్నో వైవిధ్యభరితమయిన పాత్రల్ని, తనకు నప్పవని సినీ పండితుల చే ముద్రపడ్డ పాత్రల్ని కూడా "నభూతో నభవిష్యతి" అనే విధంగా నటించిన అక్కినేని చిత్ర రంగంలో, సామాజిక రంగంలో పొందని సన్మానం, అందుకొని బిరుదు లేదంటే అతిశయోక్తి కాదు. "నట సామ్రాట్" అన్న బిరుదు తరవాత వరుసగా "పద్మశ్రీ". "పద్మభూషణ్", అత్యున్నతమయిన "పద్మ విభూషణ్" పురస్కారాన్ని కూడా అందుకున్నారు. సినీ రంగంలో ప్రతిష్ఠా త్మకమయిన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డునీ గెలుచుకున్నారు. నాలుగో యేట నుండీ నాటక రంగం పై వేసిన తార, చంద్రమతి వంటి స్త్రీ పాత్రలనుంచి, చిత్రరంగంలో శరత్ బాబు నవలా నాయకులయిన "దేవదాస్" వంటి పాత్రలకు ప్రాణం పోసి, యద్దనపూడి సులోచనారాణి నవలా నాయకులతో అత్యున్నత స్థానానికి ఎదిగిన అక్కినేని చేసిన "చాలెంజ్" పాత్రలెన్నో. నవల నాయకుడుగానే కాక తుకారం. క్షేత్రయ్య, కాళిదాసు, భక్త జయదేవ వంటి భక్తి పాత్రలూ వేసి రక్తికట్టించారు. ఏ పాత్ర వేసినా దానిలోకి ఇమిడిపోయి నటించిన అక్కినేని నట జీవితం సినీ నటులకు ఓ పాఠ్య పుస్తకం వంటిది. తనజీవితంలో తుది శ్వాస దాక నటుడుగానే కొనసాగి తోటి నటులకి ఆదర్శంగా నిలిచిన నటుడు అక్కినేని. తన బిడ్డలకి తెలుగు భాష రావాలి, తెలుగు సంస్కృతీ వంటబట్టాలని తెలుగు దేశానికి తరలి వచ్చి తెలుగు చిత్రసీమనే ఆంధ్ర దేశానికి తరలించిన అక్కినేని – మన తెలుగు వారికీ అసలైన ఆస్తి. అ మహానుభావుడికి ఇదే "తెలుగు జ్యోతి అక్షరాంజలి.

## "వెండి తెర సీత" – శ్రీమతి అంజలీ దేవి



ఒక బిడ్డకు తల్లిగా సినీ ప్రపంచంలో ప్రవేశించి. "వాంప్" పాత్ర దారిగా సినీ జీవితం మొదలు పెట్టిన శ్రీమతి అంజలీ దేవి హీరోయిన్ గా నటించిన పాత్రల పేర్లే ఆ సినిమాలకి పెట్టేవారంటే ఆమె నటన వైదుష్యాన్ని గురించి వేరే చెప్ప క్కరలేదు.శ్రీమతి అంజలీ దేవి "సతీ సక్కుబాయి","సతీ సుమతి",సీతమ్మ వంటి పాత్రలే కాక,''భీష్మ', ''జయ భేరి'',''జయసింహ''ల్లో వైవిధ్యం వున్న పాత్రల్లో, మానసిక సంఘర్షణ వున్న ''చరణదాసి'', ''ఇలవేలుపు'' ''లవ కుశ'' వంటి సినిమాల్లో నటించారు. ఆమె నటించిన "సువర్ణ సుందరి", "అనార్కలి", "లవ కుశ","బడిపంతులు" చిత్రాల్లో పాత్రలు చలనచిత్ర చరిత్రలో నిలచిపోయే పాత్రలు. నలభై ఏళ్ల వయస్సులో హీరోయిన్ పాత్రలకు డిమాండ్ తగ్గగానే శ్రీమతి అంజలీదేవి చూపు తల్లి, వదిన వంటి ఉదాత్త పాత్రల వైపు మళ్ళింది. అందుకే మనలో చాలామంది కి ఏఎన్నార్– ఎన్టీయార్ లకి హీరోయిన్ గా కన్నా వారికి వదినగా, తల్లిగా నటించిన పాత్రల ద్వారానే శ్రీమతి అంజలీ దేవి గుర్తుండి పోతుంది. ఆమెకి "పద్మశ్రీ" వంటి పెద్ద అవార్డులు రాకపోయినా, శ్రీ రాముడిగా ఎన్టీయార్ ఎల్లా తెలుగువారి గుండెల్లో గుర్తుండి పోయారో సీతా దేవిగా అంజలీ దేవి అలానే చిరంజీవి గా నిలచిపోతుంది. శ్రీమతి అంజలీ దేవి ఆత్మకు శాంతి కలగాలని తెలుగు జ్యోతి కోరుకుంటోంది.

## భారతంలో "ఎంత ఘాటు ప్రేమయో ..."


కాశీనాధుని రాధ , డోవర్ న్యూజెర్సీ

భారతంలో "ఘాటు ప్రేమ" ఏవిటి? ఈవిడగారు ఇప్పుడు మనకి... పరాశరుడు, మత్సగంధుల కథ చెబుతోందా? యోజన గంధిగా మారిన అదే మత్సగంధిని శంతనుడు ప్రేమించిన కథ చెబుతోందా? అదీ కాకపోతే శకుంతలా దుష్యంతుల కథ చెబు తోందా? అంటూ రకరకాల ప్రశ్నలు మీ బుర్రలలో పరుగులెడు తున్నాయని నాకు అర్థం అయిపోయింది. ఎందుకంటే అది మనకందరికీ అలవాటే... కథ చెప్పే వాడిని తిన్నగా చెప్పనీయ కుండా ముందుగా మన "గెస్ లు" మనం చెయ్యాల్సిందే. మన ప్రశ్నలు మనం వెయ్యాల్సిందే. ఈ రోజుల్లోనే గనక సూతుడు భార తం చెప్పవలసి వస్తే, మన అవకతవక ప్రశ్నలతో అతగాణ్ణి పద్మవ్యూహంలో అభిమన్యుడి కంటే గొప్పచిక్కుల్లో పెట్టి, చీల్చి చెండాడి ఉండే వాళ్ళం. అప్పుడు మనకి భారతం అంటూ ఒకటి ఉండేది కాదు. "థాంక్ గాడ్" శౌనకాది మునులకు చెప్పుకుని అటు సూతుడూ బతికి పోయాడు, ఇటు మనకి ఇలా ఒక ప్రేమ కధని గురించి మాటాడుకునే అవకాశమూ దొరికింది.

ఇందాకా అనుకున్నవి ప్రేమ కధలు కావు. ఎందుకంటే పరాశరుడు పడవ నడుపుతున్న మత్స్యగంధిని చూసి మోహంలో పడ్డాడు, కొడుకుని ప్రసాదించి చక్కా పోయాడు. మరి శంతనుడు ప్రేమలో పడ్డా, కాబోయే మామగారు పెట్టిన "కండిషన్ల" కి మనసు కష్ట పెట్టుకుని ఇంటికి వెళ్ళాడు. దుష్యంతుడు మాత్రం తక్కువ తిన్నాడా? అడవిలో కనబడ్డ శకుంతలని వల్లోవేసుకుని, అవసరం తీరగానే వదలివేయడమే కాదు, కొడుకుని వెంటబెట్టుకుని వచ్చిన శకుంతలతో నువ్వు ఎవరో నాకు తెలియదు పొమ్మన్నాడు. "నువ్వు సవాలక్ష చెప్పు... మన కథలన్నీ ఇలాంటివే. ఆహా .. అదీ అసలు కథ ... మాకు తెలీదు అనే ధీమాతో... ఏ సలీమ్ అనార్కలిల కథో, లైలా మజ్నుల కథో, ఆగాగు... దాన్ని మించిన రోమియో జూలియట్ కథనో కాస్త పేర్లు గట్రా మార్చి మాకు అమ్మే స్తావేమో..." అంటూ మహా ఘోరంగా ఆలోచించడం మానేయ్యండి. అయినా అది మీ తప్పుకాదు. సినేమా వాళ్ళు సినిమాలు తీసి, అవే పాటలు మళ్ళీ, మళ్ళీ రాసి మనకి చూపించి, వినిపించి బ్రెయిన్ వాష్ చేసేశారు. నిజ్జంగానే మహాభారతం ఆదిపర్వంలో ఒక చక్కటి ప్రేమ కథ ఉంది. దీనికి హీరో రురుడు. హీరోయిను ప్రమద్వర. కథ ఇలా సాగింది.

పాండవవంశంలో పుట్టిన జనమేజయుడు, ఉదంకుడు అనే ముని ప్రేరణతో సర్పయాగం చేశాడు. ఆ యజ్ఞగుండంలో పడి పాములు నాశనం అయ్యాయి" అంటూ సుతుడు కధని చెబు తుండగా ... "అలా యజ్ఞంలో పాములన్నీ చావడానికి కారణం ఏమిటి?" అని అడిగిన శౌనకాది మునులకి సమాధానం చెపుతూ ఆ సూతుడు "కంగారు పడకండి. ఈ యజ్ఞంలో సర్పకులం అంతా నాశనం అయిపోలేదు. ఆస్తీకుడు అనే ముని, జనమేజయుడు చేస్తున్న సర్పయాగాన్ని ఆపించి, సర్పాలు అన్నీ ఆ అగ్నిలో పడి చావకుండా కాపాడుతాడు. అలాగే వెనుకటికి భృగు వంశంలో పుట్టిన రురుడు అనే ముని పాముల్ని వెదికి, వెదికి తన దండంతో చంపుతుండగా, డిండిముడు అన్న వాడు అతనిచేత ఆ పనిని మాన్పిస్తాడు. " అంటూ మన హీరో రురుడి కథ చెబుతాడు.

పూర్వం భృగువు అనే ఋషి ఉండే వాడు. అతని భార్య పేరు పులోమ. భృగువు ఒక నాడు గర్భవతి అయిన భార్యని అగ్నిహోత్రం సిద్ధం చేసి ఉంచమని పురమాయించి, స్నానానికి వెడతాడు. ఆ సమయంలో అటుగా వెళుతున్న పులోముడు అన్న రాక్షసుడు పులోమను చూసి మోహంలో పడి "ఈమె ఎవ రని" అక్కడ ఉన్న అగ్నిని అడుగుతాడు. మునికి కోపం వస్తే వచ్చింది గాని, అసత్యం చెప్పడం వల్ల వచ్చే పాపం మహాఘోరం అయింది, నిజం చెప్పడమే సరైన పని అనుకుని "ఈమె భృగువు భార్య పులోమ" అని ఉన్నమాట చెపుతాడు. దాంతో పులోముడు "న్యాయానికి పేర్లు "మాచ్" అయిన మేము ఇద్దరం పెళ్లి చేసుకో వలసింది. కాని భృగువు చేసుకున్నాడు. పులోమ నాకు దక్క వలసినదే" అని పందిరూపంతో వచ్చి బలవంతంగా ఆమెను ఎత్తు కుపోతాడు. అప్పుడు ఆవిడ గర్భంలో ఉన్న బుడతడికి మహా కోపం వచ్చి గర్భం లోంచి బయటపడి, ప్రళయాగ్ని లాంటి చూపు తో ఆ రాక్షసుడిని భస్మం చేశాడు. అలా గర్భం నుంచి చ్యుతి అవడం (పడడం) వల్ల ఆ పిల్లవాడు "చ్యవనుడు" అయ్యాడు. అటు తరువాత పిల్లవాడిని చంకన వేసుకుని ఆశ్రమానికి తిరిగి


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

వస్తుంది పులోమ. స్నానం చేసి తిరిగి వచ్చిన భృగువు సంగతి అంతా విని, తన భార్య గురించి రాక్షసుడికి చెప్పిన అగ్నికి శాపం ఇవ్వడం. బ్రహ్మ దానికి సవరణలు చేయడం వగైరాలు జరుగు తాయి. ఈ చ్యవనుడి మనుమడే మన ప్రేమకథకి నాయకుడైన రురుడు. ఇతగాడు మహా తేజస్సు గలవాడు, భృగు వంశానికి పేరు తెచ్చే లక్షణాలు కలవాడు.

ఇది ఇలా ఉండగా విశ్వావసుడు అనే గంధర్వరాజుకి, మేనకకు పుట్టిన ఒక అమ్మాయి స్థూలకేశుడు అనే ముని ఆశ్రమంలో పెరుగుతోంది. ఈమె పేరు ప్రమద్వర. తోటి వారందరి లో చాలాఅందగత్తెగాను, మంచి గుణగణాలు కలదానిగా పేరు పొందింది. ప్రమద్వరను గురించి తెలుసుకున్న రురుడు ఆ అమ్మాయిని ప్రేమించి, పెళ్లి చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. ఈ విధంగా వీళ్ళ వివాహం నిశ్చయం అయిన తరవాత, ఒక రోజు ప్రమద్వర తన స్నేహితులతో కలిసి ఆశ్రమ ప్రాంతంలో ఆడుకుం టోంది. ఆటలో తెలియక ఒక పాముని కాళ్ళతో తొక్కుతుంది. దెబ్బతిన్న ఆ పాము అమ్మాయిని కరిచిపోతుంది. ఆ విషసర్పం కాటుకి ప్రాణం పోయి, నేల మీదికి ఒరిగి పోయింది ప్రమద్వర. తక్కిన అమ్మాయిలంతా భయంతో అరుస్తూ పరుగులు పెట్టేరు. ఆశ్రమ ప్రాంతాల్లో ఈ వార్త గుప్పుమని వ్యాపించింది. వార్త తెలిసి,గౌతముడు,కణ్వుడు,కుత్సుడు,కౌశికుడు,శంఖపాలుడు,భర ద్వాజుడు,వాలఖిల్యుడు,ఉద్దాలకుడు,శ్వేతకేతుడు,మైత్రేయుడు ఇ లా ఎందరెందరో మహామునులు అక్కడికి వచ్చేరు. వీళ్ళంతా వచ్చేక మరి అసలు వాళ్ళు రాకుండా ఎలా ఉంటారు? ప్రమద్వర ను ప్రేమించి, పెళ్లి చేసుకోడానికి సిద్ధంగా ఉన్న రురుడు, అతని తండ్రి ప్రమతి కూడా ఆఘుమేఘాల మీద వచ్చేసేరు. ప్రాణం లేకుండా పడిఉన్న ప్రమద్వరను చూసి అందరూ ఎంతో దుఃఖ పడ్డారు.

ప్రాణం లేని ప్రేయసిని చూసిన రురుడు, తన శోకాన్ని ఆపుకోలేక అరణ్యంలోకి వెళ్లి పోయాడు. దుఃఖం పట్టలేక పుట్టని, చెట్టుని, గుట్టని ప్రమద్వరని బతికించమని బతిమాలడం మొదలు పెట్టాడు. “ఓ దేవతలారా! నేను చక్కగా వేదాలు చదువుతూ, యజ్ఞ యాగాదులు చేసుకుంటూ, పుణ్యకార్యాలు చేస్తూ, గురువు ల పట్లా, పెద్దలపట్లా భక్తీ, గౌరవం చూపిస్తూ ఉన్నాను. నేను నిజంగా గొప్ప తపస్సు చేసిన వాడినైతే .. మీ దయవల్ల నా ప్రమద్వర శరీరంలో ఉన్న విషం ఇప్పుడే మాయం అయిపోవాలి” అంటూ మొరపెట్టుకున్నాడు. అప్పటికీ ఎవరూ ఇతని గోడు విని పించుకోలేదు.“ గొప్ప మహిమ గల మీరు ‘విషం తొలగిపోవాలి’ అన్న ఒక్క మాటతోనే నా ప్రమద్వరను బ్రతికించగలరు. విషం యొక్క స్వభావాన్ని,స్వరూపాన్ని తెలిసిన మీకు ఒక మంత్రమో, తంత్రమో ప్రయోగించడం ఎంత పని? నా ప్రియురాలు బ్రతికే ఉపా యాన్ని ఆలోచించండి. నాకు ఈ ఉపకారం చేసిన వారికి ఇన్నే ళ్ళుగా నేను చేసిన తపస్సు ఫలాన్ని, వేదాధ్యయనం చేసిన ఫలాన్ని, నేను చేసిన దానాల ఫలాన్ని ఇచ్చేస్తాను.“ అని అతి దీనంగా వేడుకున్నాడు. ఇది చూసి దేవతలకి అతని మీద జాలి కలిగింది. యమధర్మరాజు దగ్గర అనుమతి తీసుకుని, ఆకాశం నుంచి ఒక దేవదూత ఇలా అన్నాడు. “అయ్యా! చావుని మళ్ళిం చడం అన్నది ఎవరికీ సాధ్యం కాదు. కాని ఒక ఉపాయం ఉంది. నీవల్ల అవుతుందేమో చూడు.నీ ఆయుష్షులో సగం ఈ అమ్మా యికి నువ్వు ఇచ్చినట్టైతే ఈమె బ్రతుకుతుంది. “

మరో ఆలోచనా, సందేహం, తడబాటు లేకుండా వెంటనే రురుడు అలాగే అన్నాడు. రురుడు ఇచ్చిన సగం ఆయుష్షుతో బ్రతికిన ప్రమద్వర ఇదివరకటి కంటే అందంగాను, మనోహరంగాను కనబడిందట. ఇలా బ్రతికి బయట పడ్డ ప్రమద్వరని పెళ్లి చేసుకు ని రురుడు సుఖంగా ఉన్నాడు. మరి కథ ఇంతటితో ముగిసిం దా? అంటే ... ఇంకా ఉంది. తన జీవితం సగం ధారపోయ్యడంతో ఆగిపోలేదు రురుడి ప్రేమ. తన ప్రియురాలికి ఇంత అపకారాన్ని చేసిన పాములని మాత్రం అతను క్షమించలేదు. ఒక పెద్ద దుడ్డు కర్రని చేత బుచ్చుకుని కనబడ్డ పామునల్లా చావమోదటం మొదలు పెట్టాడు. ఇలా పుట్టల్లో పొదల్లో తిరిగే పాములని వెదికి వెదికి చంపుతున్న రురుడి కంట డుండుభం అనే పాము పడింది. వెంటనే దాన్ని చంపడానికి యమదండం లాంటి తన కర్రని ఎత్తా డు రురుడు. అప్పుడు ఆ పాము “ బ్రాహ్మణుడివి, మునివి అయి న నీకు మా పాముల మీద కోపం ఎందుకు?” అని అడిగింది. “నేను రురుడిని, నాభార్యకి సర్పాలు అపకారం చేసాయి. అందు




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE


- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.

AILA



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

కే నిన్ను ఇప్పుడే చంపుతాను" అని కర్ర ఎత్తి పట్టుకోగానే "డుండుభం" ఒక మునిగా మారిపోయింది. ఆశ్చర్య పడుతున్న రురుడితో "నేను పూర్వం తోటి స్నేహితుడిని గడ్డితో చేసిన పాముతో భయపెట్టడం వల్ల శాపం పొంది, ఈ నాడు నీవలన శాపవిముక్తి పొందాను" అంటాడు. అంతే కాదు జనమేజేయుడి సర్పయాగాన్ని ఆపి పాములని రక్షించిన ఆస్తీకుడి గురించి చెప్పి. రురుడి చేత పాములని చంపడం మాన్పించాడు.

తన జీవితంలో సగం ధారపోసి ప్రియురాలిని బ్రతికించుకున్న రురుడు నిస్సందేహంగా గొప్ప ప్రేమికుడు. దేవతలని బతిమాలేటప్పుడు "నా తపోఫలాన్ని, అధ్యయనఫలాన్ని" అంటూ సర్వం ధారపోయడానికి సిద్ధం అయ్యాడు. మాకున్న దానిలో కొంత ఇస్తామన్న వాళ్ళున్నారు, సగం ఇస్తాం అన్న వాళ్ళున్నారు. ఎన్నో కథల్లో రాజులు అర్ధ రాజ్యం ఇస్తాం అన్నారు. కాని ఎవరూ పూర్తి రాజ్యం ఇస్తామనలేదు. ఇలా ఎంతమంది సర్వంధార పోస్తామనగలరు? ఆఖరికి పార్వతి దగ్గరికి మాయావటువు రూపంలో వచ్చిన పరమశివుడు కూడా "ఓ పార్వతీ! నా తపో ఫలంలో సగం ఇస్తాను. నువ్వు ఈ తపస్సు మానెయ్యి." అన్నాడే గాని ", "అంతా ఇచ్చేస్తాను" అనలేదు. అంతేకాదు తరవాత కూడా ప్రమద్వరకి అపకారం చేసిన పాములని శిక్షించడానికి కంకణం కట్టుకోవడం అతని ప్రేమకి మరో రుజువు. ఈ కథ చెప్పిన నన్నయ్యగారు వివరించి ఇదొక గొప్ప ప్రేమ కథ అని చెప్పకుండా, తన నా రుచిరార్థ సూక్తులతో సూచనలు మాత్రం చేసి వదిలేసారు.

మొదట ప్రమద్వరని రురుడు పెళ్లి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడు అన్నప్పుడు ""ప్రమద్వరయన నొప్పు కన్యకను "అతి స్నేహంబున(మహా ప్రేమతో) వివాహంబుగా నిశ్చయించి" అంటారు. అంటే ఇది ప్రేమతో (ప్రేమించి) చేసుకుంటున్న పెళ్లి అన్నారు. ప్రమద్వరని బ్రతికించమని దేవతలని బ్రతిమాలే సందర్భంలో ... "దివిజాధిప భుసురులార మన్మనోనిలయకున్ ఈ ప్రమద్వరకు నిర్విషమయ్యెడు మీ దయన్". ఇక్కడ వట్టినే ప్రమద్వర అని ఊరుకోలేదు. "మత్ మనో నిలయకు" అంటే నాహృదయంలోనే నివసించి ఉండే ప్రమద్వర అని చెప్పేరు. మనం ఆధునికం అనుకునే హృదయంలో ఇల్లు కట్టుకోవడం అన్న భావ వ్యక్తీకరణం ఆరోజుల్లోనే ఉంది మరి. తాను సర్పాలని చంపడానికి కారణం ఏమిటో చెబుతూ... "పాములెగ్గొనరించె <u>మత్ ప్రియభామకు</u>" అని " నాకు ప్రీతి పాత్రురాలు అయిన ప్రమద్వర అనడం కూడా రురుడికి ప్రమద్వర మీద ఉన్న ప్రేమని తెలియజేస్తుంది.

మన సినిమాల్లో మాములుగా ఉండే పాటలు, బరువైన డైలాగులు, పరుగులెత్తే సీనులు లేని లోపం తీసేస్తే మరి ఇది మంచి ప్రేమ కథే కదా? మీరేమంటారు?

## "దేశీ సూఫీ కమామూషీ" అనబడు ఆవకాయ జిజ్ఞాస

ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్

ముందస్తుగా ఒక చిన్న డొంక తిరుగుడు. ఒక రోజు ఒకరడిగారు, కమామీషు అన్న పదం ఎలా పుట్టిందీ ఏవిటీ మీకు తెలుసా అని. అది తెలియలేదు గానీ మాయా బజార్ సినిమా లో పింగళి వారని పించినట్లు, 'ఎవరూ పుట్టించకపోతే కొత్త మాటలెలా పుట్టాయని' సూఫీ కి లయ కలిసేటట్టుగా కమామూషీ అని పదం నేను పుట్టించుకున్నాను. ఇక అసలు విషయానికొద్దాం. అల్లుడికి బుద్ధి రావాలని మా అత్త గారు తిరగని తీర్థం లేదూ మొక్కని వేల్పూ లేదూ. అంటే ఏమీ లేదు లేండి, అల్లుడికి బుద్ధొస్తేనే గదా కూతురు కాపరం బావుండేది! ఇలా ఎన్ని నోములు నోచినా ఫలితం దక్కినట్లు లేదు గానీ అన్ని కొండలూ ఎక్కి దిగేడప్పటికి ఆవిడకి వీపు మాత్రం వికటించింది. దానికి చికిత్స సంపూర్ణ శయనం. అది వైద్యుల మాట. వైద్యో నారాయణో హరిః. కానీ ఎందుకైనా మంచిదని అదేఁవిటయ్యా వరఁవీయకుండా ఇది ప్రసాదించావని నేరుగా నారాయణుణ్ణడిగితే, నేనే అస్తమానూ పడుకునుంటానూ నీకేఁవిటైందంటాడా పన్నగశయనుడూ, శేషశాయీ. ఆవిడ మంచఁపెక్కారని ఆ శలవా ఈ శలవా మధ్యలో వీకెండ్ లూ కలుపుకుని కొన్నాళ్ళావిడకి సహాయంగా వెళ్ళింది మా ఆవిడ. అంటే ఆవిడకి మాతృ సేవాయోగం, భవదీయుడికి స్వయంపాక యోగం అన్న మాట. Make lemonade when 'wife' throws a lemon at you అన్నట్లు, సరే ఇన్నాళ్ళు వెళ్ళిపోతోంది గదా ఈ సమయంలో

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**<u>Office Hours:</u>**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277




Edison/Plainsboro, NJ

**Learn car Driving**
**By Certified & Professional Instructor**
☎ CALL (732) 429-2323 teachmedriving@gmail.com
**Free Pickup and Drop off**


వంట నేర్చుకుని కాలాన్ని సద్వినియోగం చేద్దామని ప్రణాళిక వేసుకున్నాను. వేసుకుని, 'రాకెట్లు, జెట్లు' ఎగిరే ఈ కాలంలో చందూరి మాలతీ దేవి గారి పాత చింత కాయ వంటలు కాకుండా కొత్త కొత్త విద్యలు నేర్చుకోవాలనన్న సంకల్పం కూడా చేసేసుకున్నాను. అంతే కాక 'ఆలస్యాదమృతం విషం' అని చెప్పుకుని ఎయిర్ పోర్ట్ నుంచి తిరిగొస్తూనే బారన్స్ & నోబుల్ కి వెళ్ళి కిలో కిలో బరువున్న ఓఫ్ఫది వంటల పుస్తకాలు పట్టుకొచ్చాను, ఆత్రఁవనండీ ఆబనండీ. పుస్తకాలు బ్రహ్మాండంగా ఉన్నాయ్. వంట చేయనక్కర లేదు ఆ రంగు రంగుల బొమ్మల పేజీలు చింపేసుకుని తినేస్తే చాలుననిపించాయి ప్రతి ఒక్కటీనూ. దేనితో మొదలు పెడదాఁవా నా కార్యక్రమం అని వాటిని మెల్లిగా తిరగేయసాగాను. మొదటిది '**వెజిటేరియన్ థాయ్ కుకింగ్**'. గొప్పగా చెప్పుకునే వీళ్ళ వంట మనకి కొంచం దగ్గరగా ఉంటుందని. తీరా చూస్తే 'పడ్ థాయ్ గిడ్ థాయ్' అని పేర్లే తప్ప 'ఏమున్నది గర్వకారణం' అనిపించింది. ప్రతి దాన్లోనూ వేరుశనగ పొడి వేసేస్తే సరి. దొండ కాయైనా బీరకాయైనా. కూర కొంచం తమాషాగా ఉండాలంటే మా ఆవిడ దాన్లో శనగ పొడి వేస్తుంది దింపే ముందు. దాని బదులీ వేరుశనగ పొడి వేసేస్తే 'దొండ కాయ్' బదులు 'దొండ థాయ్' అని పోజు కొట్టేయచ్చు. సరే మరొకటి '**ఎక్జాటిక్ వేగన్ కుకింగ్**'. ప్రతీదీ ఉడకబెట్టూ మాడబెట్టూనని తప్పిస్తే తాలింపూ లేదూ తలకాయా లేదూ. ఇదేమీ రుచీ పచీ ఉండే వ్యవహారంలా లేదనిపించింది. ఇంకొకటి తీశాను, 'సింపుల్ సూషీ' అట. మా అమ్మాయి సూషీ సూషీ అని ఓ పాటలు పాడేస్తుంటుంది, ఏమిటో దీని తడాఖా చూద్దామనిపించింది. తీరా చూస్తే అన్నం ముద్దలేనా అనిపించింది. కాదు దీన్లో కవిహృదయం ఏదో ఉండి తీర్తుందీ అని పుస్తకం ముందున్న ఉపోద్ఘాతం చదవడం మొదలు పెట్టాను. సూషీకి వేల సంవత్సరాల చరిత్ర ఉందటా. ఆ శాస్త్రం ఒక సముద్రమటా. దానినర్థం చేసుకోటానికి ఒక జన్మ చాలదటా. ఏమిటేమిటో చాలా పొడుగున రాశారు. అసలు ఉత్త అన్నం ముద్దలకింత పొడుగు చర్చా? ఒళ్ళు మండింది. కానీ ఇంకా ఏఁవిటి వ్రాశారో చదవాలనిపించింది. అసలు వాటికి పేర్లు పెట్టడమే ఒక శాస్త్రఁవట. ముద్ద గుండ్రంగా చుట్టే ఒక పేరట, చతురస్రంగా చుట్టే ఒక పేరట. చిన్న ముద్దైతే ఒక పేరట, పెద్ద ముద్దైతే ఒక పేరట. ప్లేట్లో ఒక ముద్ద పెట్టే ఒక పేరట, పిండాలెట్టినట్లు మూడు ముద్దలెడ్తే మరోటట, వడ్డనాయనకి తప్పు పేరు చెప్తే ఎంతో నామర్దాట. అంతే కాక వీటిలో కొన్ని చాలా అపురూపఁవట అన్ని చోట్లా దొరకవట. ఒక రకం సూషీ ఐతే చాలా ప్రమాదం కూడానట, ఆ చేపని సరిగ్గా కోయక పోతే ఏకంగా పైకి టపా ఐపోతుందట. అక్కడెక్కడో 'యమ సూషీ' అని బోర్డు మీద పేరు చూశాను, అక్కడిలాటి వ్యవహారఁవే పెట్టారేఁవో ననిపించింది. ఈ చేపల వ్యవహారం మనకెందుకూ అని కూరల సంగతి చూస్తే వంకాయ తో కూడ చేయ వచ్చునట. అంటే ఉప్పూ కారం పప్పూ తాలింపూ ఏమీ లేకుండా పచ్చి వంకాయ చాప చుట్టు చుట్టే దానికి ముద్ద ముద్దకీ మూడు డాలర్ల ముడుపు చెల్లించాలనమాట. బాగానే ఉంది సంబరం. ఈ పిచ్చి పిచ్చి - పచ్చి 'దేశీ సూషీ' బదులు దేశీ కూరలు చేసుకుంటే పోలా అనిపించింది. అమితంగా ఆత్మ గౌరవం ఉన్న సంస్కృతీ, ఆర్థికంగా ఔన్నత్యం గల దేశం జపాన్ మరి. అలాంటి వాళ్ళు ఎన్ని కబుర్లు చెప్పినా ఓహో అలాగనా అనుకుంటాఁవే గానీ పొద్దురూ బడాయీ అని కొట్టి పారేయలేము. చెప్పాలంటే మనమూ చెప్పొచ్చు గొప్పలు. ఉదాహరణకి ఒక్క ఆవకాయ మీద ఎన్ని కవితలు చెప్పొచ్చూ ఎంత చాట భారతం వ్రాయచ్చూ ఆలోచించండి. పానుగంటి వారన్నారు 'సాక్షి' వ్యాసాలలో ఒక చోట, "కొత్త పెళ్ళి కూతురి తళుకూ కొత్తావకాయ రుచీ వర్ణింప జాలిన కవి పుట్ట లేదూ పుట్టబోడూ ఇక పై పుట్టడూ" అని. ఎంత గొప్ప మాటో చూడండి. రుచి సరే

సరి అసలు రకాలే ఎన్ని రకాల ఆవకాయలు పెట్టచ్చో ఒక్క
మాటు ఆలోచిచండి! మామూలు ముక్కలావకాయ, మెంతికాయ,
గుత్తావకాయ. అంటే గుత్తి వంకాయ లాగా ఆవపిండి కూరి ఊర
పెట్టారట. దీన్లో మరో మెలిక తూర్పావకాయ, దబ్బలంతో మామిడి
కాయ కి కన్నం చేసి లోపల జీడినంతా తోడేసి లోపల ఆవపిండి
కూరడం. మా (వేలు విడిచిన) పెదనాన్న గారొకాయనకి ఇది
చాలా చాలా ఇష్టఁవట. చిన్న పిందెలావకాయ, జీడావకాయ.
అల్లఁవాకాయ, బెల్లఁవావకాయ. గుంటూరు వాణ్ణి ఆ తీపి భరించ
లేను కానీ అదీ ఒక రకమే మరి. శనగలావకాయ, పెసరావకాయ.
కొన్ని జిల్లాల్లో శనగలు లేకుండా ఆవకాయ పెట్టనే పెట్టరట. ఆ
శనగలే కొంచెం ఎక్కువ కరివేపాకుతో కమ్మని తాలింపు పెట్టి వేస్తే
అది కరివేపావకాయ. తురుమినావకాయ ఉడకపెట్టి నావకాయ.
అంటే ముక్కల్లా కాకుండా తురిమి వేస్తారన మాట. అదీ ఉత్తగా
వేయచ్చూ, ఉడక పెట్టీ వేయచ్చు. టిఫిన్లో నంజుకోడానికివి బాగా
పనికొస్తాయి. ఇంగువా మెంతి పొడి అదీ కలిపి ముక్కలు నూనె
లో ఉడక పెట్టి ఊర పెట్తే అది ఇంగువావకాయ. అన్నింట్లోనూ
వెల్లుల్లిపాయ వేస్తే ఒక పేరు పెట్టొచ్చు, వేయకపోతే ఒక పేరు
పెట్టొచ్చు. వెల్లుల్లిపాయంటే గుర్తొచ్చింది. మా అమ్మ చెప్పేది రాజ
మండ్రి లో మా అమ్మమ్మ వెల్లుల్లి పాయలు దండలు దండలు గా
గుచ్చి మరీ వేసేదట, ఆ దండల కోసం నా కంటే నాకని పోటీలు
పడే వారట తనూ మా మాఁవయ్యలూనూ. ఇంకా మసాలా ఆవ
కాయ. ఎన్ని రకాల మసాలాలు వాడ్తే అన్ని రకాల పేర్లు పెట్టచ్చు.
తెలంగాణా లో బాగా వేస్తారట, పులిహారావకాయ. దాన్లో రెండు
రకాలు, నిమ్మకాయ పులిహారొక రకం, చింతపండు పులిహార
మరో రకం. నువ్వు పిండి వేస్తే నువ్వులావకాయ. ముక్కలు
కొంచెం రోట్లో తొక్కి వేస్తే తొక్కుడు పచ్చడీ, ముక్కలు చిన్నవిగా
కోసి వేస్తే ముక్కల పచ్చడీ. కొందరు కారం బదులు పచ్చి మిరప
కాయలు కూడా వేస్తారట మా అత్తగారు చెప్తారు. ఇక మరి
ముక్కలు ఒరుగు చేసి వేస్తే మాగాయ. నూనెతో కాకుండా నీళ్ళతో
వేస్తే నీళ్ళావకాయ. ఆ పద్ధతీ ఉందట ఇవాళే విన్నాను. ఇవి కా
కుండా ఉసిరావకాయ, దోసావకాయ, కొబ్బరావకాయ. ఇంకా
నాకు తెలియనివి ఎన్నెన్ని రకాలున్నాయో ఎన్ని పద్ధతులు
న్నాయో. ఒక్క ఆవకాయ లోనే ఎంత వైవిధ్యం ఎంత వైశిష్ట్యం?
అసలు వేసవి కాలం వచ్చిందంటే ఇల్లంతా ఆవకాయ ఘాటే ఊర
గాయల సంరంభఁవే. పిల్లలూ, జెల్లలూ, పని మనుషులూ, వచ్చే
పోయే అతిధులూ, పొలాల్నించి వచ్చే పాలేళ్ళూ ఈ బండెడు
సంసారానికీ సరిపడా అమ్మ సేనాధిపత్యంలో పెద్ద మరచెంబు సైజు
నుంచి కిరసనాయిలు డబ్బా సైజు దాకా జాడీలు జాడీలు ఓ
పాతిక జాడీలు నిండి పోయేవి ఎన్నెన్ని రకాల ఆవకాయలతోనో.
ఇది ప్రతి ఇంటా జరిగే కార్యక్రమం. దాని గురించి మనం గొప్పలు
చెప్పుకోఁవు, ప్రతి ఏటా చేసుకుంటాఁవంతే మమూలుగా. ఆంధ్రు
లం భోజన ప్రియులం అని చెప్పుకుంటాం గానీ ఆ భోజనం గురించి
కవితలూ కావ్యాలూ వ్రాసుకోలేదూ, పోజులూ కొట్టలేదూ. అసలు
మన సాహిత్యం అంతా వెదికి చూస్తే వంటలమీదా భోజనం మీదా
చెప్పుకున్నవి ఏ రెండు మూడు సందర్భాలు మాత్రమో కనిపి
స్తాయి. ముక్కు తిమ్మన్న గారు పారిజాతాపహరణం లో కృష్ణుడు
'కలమాన్నం' (మెరిసే తెల్లటి బియ్యపన్నం) తో భోంచేశాడన్నారు.
అల్లసాని పెద్దన్న గారు 'మృష్ఠాన్న భోజనం, రమణీ ప్రియ దూతిక
ఇచ్చు కప్పురపు విడెమూ' (కర్పూర తాంబూలం) వగైరా వగైరా
లేక పోతే మంచి కవిత్వం రాదన్నారు గానీ ఏ ఏ భక్ష్యాలూ భోజ్యా

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com
**Wholesale distributors of:**
***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

లూ వేసుకుని ఆ మహత్తర భోజనం చేసేవారో శలవీయలేదు. ఆ చర్చంతా మళ్ళీ మనకి మాయాబజార్ సినిమా దాకా జరగనే జరగ లేదు. కాకపోతే 'గుత్తి వంకాయ కూరోయి బావా' అన్న పాటొకటి. లెక్క పెట్టాలనుకుంటే శ్రీనాథుడి ఆవేదనొకటి, రాజుల సరసనా మంత్రుల బంతినా బంగారు పళ్ళాలలో బ్రహ్మాండంగా భోం చేసేవాణ్ణి ఖర్మ కాలి ఈ రోజున 'తిలపిష్ఠమున్ మొసవితి విశ్వస్థ వడ్డింపగా' నని (ఓ విధవావిడ, అంటే పూటకూళ్ళమ్మ అయ్యుంటుంది, చేతినుంచి నువ్వుల పొడితో భోజనం కానిచ్చానూ అని). ఇంకొకటుందండోయ్, వేదం వెంకటరాయ శాస్త్రి గారు ప్రతాప రుద్రీయం నాటకంలో 'అన్నమైతే నేమిరా మరి సున్నమైతేనేమిరా, అందుచేతే పాడు పొట్టకి అన్నమే వేతామురా' అని పాట పాడించారు. చూశారా మనఃవెంత మొహమాటస్థులమో ఏ విధమైన గొప్పలూ చెప్పుకోకుండా ఎలా ఉంటామో భోజనం గురించి!

ఇలా వీరావేశంతో తర్జన భర్జనలు, నాలో నేనే సైనా, చేసుకునేటప్పటికి 'ప్రాణముల్ ఠావుల్దప్పిన' పరిస్థితైంది చెప్పొద్దూ. ఇక ప్రయోగాలు మానేసి పొద్దున్న ఆవిడ ఉడకపెట్టి వెళ్ళిన అన్నం microwave లో వేడి జేసుకుని ఆవకాయా, నెయ్యీ (ఆవిడుంటే ఇది నిషిద్ధ పదార్థం సుమా), పెరుగూ కలుపుకుని సుష్ఠుగా భోంచేసి నిద్రకుపక్రమించాను. అలా ప్రజ్వలించింది మిత్రులారా నా "ప్రథమ దిన పాక పరాక్రమం".

**ఒక చివరి మాట:** నా ఈ రగడంతా విని కాబోలు మా ఆవిడా, మా అమ్మాయీ కలిసి "ఇండియన్ ఖానా మేడీజీ" అని ఓ బ్లాగ్ (blog) మొదలు పెట్టారు. ఓపికుంటే మీరూ చూడండి ఆ వంటల పద్ధతులు. (www.indiankhanamadeeasy.com)

---

**ఆఫీస్ పాలి-ట్రిక్స్ - 1**

సుబ్బారావు అప్పారావు కి ఓ వెయ్యి రూపాయలు అప్పు ఇచ్చాడు. ఈ సంగతి యధాలాపం గా లంచి టైం లో కొలీగ్స్ తో అన్నాడు. "మరీ చెప్పావు గావేం. నువ్వూ ములిగావూ ... ఇంక అప్పారావు కి అప్పు పెట్టని వాడు ఈ ఆఫీసులో ఎవరూ లేరన మాట" గొల్లుమన్నారు కొలీగ్స్. అందుకే అన్నారు ఆఫీసులో అన్నీ కూలంకషం గా తెలుసుకుని నిర్ణయాలు తీసుకోవాలని.

---

This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:
*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

## WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING
# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to **LIFE** Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE.M/F/D/V

WE STAND STRONG | JOIN OUR TEAM | NEW YORK LIFE

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

# కాకమ్మ కబురు

భావరాజు భారతి

ఇది మా స్నేహితురాలు సీత చెప్పిన కుటుంబంలో జరిగిన ఓ "కల్లోలం" కథ. విని ఏమనుకోవాలో తెలీక మీకు చెప్తు న్నాను. నేను, సీత, కమల, విజయ చిరకాల స్నేహితురాళ్ళం. ఇప్పుడు నేను చెప్పబోతున్న కథ స్నేహితురాలు కమల మేన కోడలు సరితకి, నాలుగు సంవత్సరాలు క్రితం పరిచయమైన చరణ్ కథ. పరిచయం ఈ నాలుగు సంవత్సరాలలో పెళ్ళిదాకా వెళ్లడం అందరికి సంతోషమే కానీ మా స్నేహితురాలు సీత తన తప్పు లేకపోయినా మాట పడింది మధ్యలో. సరిత చిన్నప్పటినుంచి తెలిసిన తన మేనత్త కమలను మెప్పించాలని, ఆవిడ తనని చరణ్ వంటి మంచి మనిషితో పరిచయం చేసుకున్నందుకు ఎంతైనా పొగుడుతుందన్న ధీమాతో ఒక రోజు కమల ఇంటికి వెళ్ళారిద్దరూ. రెండు గంటలపాటు పరిచయాలు, కబుర్లు, చక్కటి భోజనం తరు వాత సంతోషంగా అందరు వీడ్కోలుతో ఆ నాటి కార్యక్రమం పూర్త యింది. అంతవరకు బాగానే వుంది. మర్నాడు కమల మేనకోడలు సరిత, చరణ్ వచ్చివెళ్ళిన విషయం పూసగుచ్చినట్టు స్నేహితురాలు సీతతో ఫోనులో ఎంతో సంతోషంతో చెప్పేసింది. ఇద్దరూ పెళ్లికి వెళ్ళినట్టే ఖబుర్లు చెప్పుకున్నారు.

మర్నాడు తెల్లవారుతూనే ఫోన్ మ్రోగడంతో ఉలిక్కిపడి లేచిన సీతని కమల మందలిస్తున్నట్టుగా, "ఇదిగో సీతా, నువ్వంటే ఉన్న అభిమానంతో మా మేనకోడలు సరిత, నిన్నమా ఇంటికి కాబోయే అల్లుడిని తీసుకొచ్చి పరిచయం చేసిందని చెప్పానే కానీ నిన్ను వెంటనే ఆవార్త ఊరంతా చాటమని కాదు." అంది నిష్టూ రంగా.

వెంటనే మా స్నేహితురాలు సీత, చాలా బాధతో నాకు ఫోను చేసింది. అసలు సరిత-చరణ్ వార్త సీత ఎవ్వరికి చెప్ప లేదుట. సీత "నిష్కారణంగా మాట పడుతున్నానని, ఏమి తోచక సలహా కోసం నాకు ఫోన్ చేశాను"అంది. ఒకవేళ చెప్పినదే అనుకోండి, నాకనిపించినదేమంటే, త్వరలో జరగబోయే వివాహా నికి ఇది శుభసూచకమేగా! అసలు జరిగిందేమంటే, కమల స్నేహితురాలు విజయ, అదేపనిగా తెల్లవారుతూనే "కమలా! నేను విన్నది నిజమేనా, నీతో అసలు మాట్లాడితే ఉన్న విషయం తెలుస్తుందని ఫోన్ చేశా. మీ మేనకోడలు సరిత కి పెళ్లి కుది రిందటగా, ముహూర్తం త్వరలోనే అని విన్నా"నంది. కమల "ఎవ రు చెప్పారు? ఎల్లా తెలిసింది?" అని అడగకుండానే, "ఇంకొక ఫోన్ కాల్ లో మాట్లాడుతున్నా. నీకు తరవాత చేస్తానంటూ" ఒక అబద్ధం చెప్పేసి ఫోన్ పెట్టేసింది. వెంటనే కోపంతో, ఈ విషయం సీత పనే అయివుండాలనుకుంటూ, ఇదే అభాండం వేస్తూ తెల్ల వారగానే సీతకు ఫోన్ చేసేసింది. వినాయక చవితినాడు శ్రీకృష్ణ పరమాత్రుడికే తప్పని నీలాపనిందలు, ఇప్పుడు ఏ తప్పు చెయ్య ని సీతకి కుడా పడడంతో ఏం చెయ్యాలో పాలుపోక నాకు ఫోన్ చేసి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

తక్షణ కర్తవ్యం ఆలోచించి నేను విజయకి ఫోన్ చేస్తే తెలి సిందేమంటే, కమల, సీత, విజయ ఘర్షణ పడుతుండగా, సరిత తన స్నేహితులందరికీ "ఫేస్ బుక్" లో, తనకు కాబోయే పెళ్లి గురించే కాక, తను, చరణ్ కలసి అప్పుడప్పుడు తీసుకున్న ఫోటోలతో సహా ఆనందం తెలియబరుస్తూ తనకు కావలసిన వారం దరికి ఈ వార్త కంప్యూటర్ ద్వారా ఒక్క సారి "సెండ్" అని నొక్కి దేశదేశాలు పంపేసింది. స్నేహితురాళ్ళలో ఒకరైన విజయ కూతు రు అనిత, ఆ "ఫేస్ బుక్" వార్తని చదివేసి తెల్లవారుతూనే అమ్మ చెవిలో పడేసింది. ఫోన్ ఘర్షణలు దానితో మొదలయ్యాయి. ఇదండి అసలు విషయం. అదే కాదు, నాలుగు సంవత్సరాలుగా "ఫేస్ బుక్" ద్వారా సరిత-చరణ్ ల డేటింగ్ డ్రామా "డైరీ" సరిత తన బంధు, మిత్రులందరికి ఎంతో ఆనందంగా తెలుపుతూనే వుందట. ఈ విషయం తెలియనదల్లా మా నలుగురికే, నాకు, కమల, సీత, విజయలకి!

20వ శతాబ్దం టెక్నాలజీలో ఆగిపోయిన కమల, సీత, విజయలాంటి తల్లులందరికి 21వ శతాబ్దం లోని మార్పులు తెలి యకపోవడం వల్ల ఎంత ముప్పొచ్చిందో చూశారా! ఈమైల్స్, టెక్స్ట్ మెసేజ్ లు, ఫేస్ బుక్, ట్వీట్స్ అన్నా కనీసం నేర్చుకోవాలని నా సలహా. టెక్నాలజీ మార్పులు ఎన్నివచ్చినా, నాకవసరం లేదను కున్న వారందరికి, ఎక్కడో అక్కడ, ఎప్పుడో అప్పుడు చిన్నో పెద్దో ఇరకాటాలు తప్పవు. నా సంగతే చెప్తాను వినండి. మా అమ్మాయి

లనో, మనుమలనో సమయం చూసుకుని చెప్పమని కంప్యూటర్ భాషని కొంత వరకు నేర్చుకున్నాను. కంప్యూటర్ వాడగలుగుతున్నందుకు సంతోషం ఒక ప్రక్క, రోజు రోజుకి వస్తున్న క్రొత్త వాడికల్ని నేర్చుకోవాలా, అసలు నా జీవితానికి అవి అవసరమా, అనుకుంటూనే గడిపేస్తున్నా. ఇంకా మా పిల్లల దృష్టిలో నేను విద్యార్థినే! ఇంకా నేర్చుకుంటూనే వున్నాను. నా వయస్సుకి మర్యాదిస్తూ, విసుగు-కోపం లేకుండా, ఎంతో సహనంతో ఇంతవరకూ నాకు వాళ్ళే గురువులు. ఇక కంప్యూటర్లు, ఇంటర్నెట్ వింతలు చెప్పుకోవాలంటే చాలానే వుంది. దానికి మరోసారి కలుద్దాం.

ఇంతకీ ఈ మధ్యనే తెలిసిందేమంటే సరిత, చరణ్ ల వివాహం దివ్యంగా జరిగినా, కమల, సీతా మాట్లాడుకోవడం మాత్రం అంతంతమాత్రంగానే ఉందని తెలిసింది. అసలు కమల, సీత, విజయ, “ఫేస్ బుక్” భాష నేర్చేసుకుని వుంటే ఈ కాకమ్మ (ఫేస్ బుక్...ఫస్) కథే జరిగేది కాదేమో!










Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

*Meet Rajagopal Kanukollu..........*

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# భారతీయ సమాజాన్ని ప్రశ్నించే సత్యం మందపాటి కథలు

**డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ , తెనాలి (ఇండియా)**

స్వదేశంలోని తెలుగు రచయితలకు ఏమాత్రం తీసిపోకుండా అమెరికాంధ్ర రచయితలు – రచయిత్రులు సాహితీ సృజన చేస్తున్నారు. అమెరికాలో స్థిరపడిన అమెరికాంధ్రులు మాతృభూమి పై మమకారంతో, దేశ ఔన్నత్యాన్ని కోరుకుంటూ రచనలు చేస్తూ తమ మాతృ దేశాభిమానాన్ని చాటుకుంటున్నారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన సమాజంలో జీవిస్తున్న వీరు అక్కడి సామాజిక – రాజకీయ – ఆర్థిక స్థితిగతులను దగ్గరగా పరిశీలించి, ఇలాంటి వ్యవస్థలే తమ మాతృదేశంలోను ఉండాలని బలంగా కాంక్షిస్తున్నారు. మాతృ దేశ పురోభివృద్ధికి ప్రతిబంధకాలైన అంశాలను నిశితంగా విమర్శిస్తూ రచనలు చేస్తున్నారు. భారతీయసమాజ ప్రక్షాళనే ధ్యేయంగా రచనలు చేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న వీరు అభినందనీయులు.

అమెరికాంధ్ర రచయితలలో చాలా మందికి రచనే వృత్తి కాదు. కేవలం ప్రవృత్తి మాత్రమే. ఉరుకుల పరుగుల ఆ అమెరికా జీవితంలో ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు సాహిత్యాభిమానంతో సాహితీ సృజనకు పూనుకుంటున్న ఈ రచయితలు ప్రశంసనీయులు. అమెరికాంధ్ర రచయితలు కథా సాహిత్యానికి అగ్ర తాంబూలం ఇచ్చారు. అమెరికా వాతావరణంలో మమేకమై అక్కడి తమ బాధలను, కష్టాలను కథలలో ప్రతిబింబిస్తూ కొందరు డైస్పోరా కథలను వ్రాస్తున్నారు. మరి కొందరు భారతీయ నేపథ్యంతోనే రచనలు చేస్తున్నారు. అటు డైస్పోరా కథలను – ఇటు భారతీయ నేపథ్యంలో కూడిన కథలను సమర్థవంతంగా వ్రాస్తున్న సవ్యసాచి సత్యం మందపాటి.

1995 వ సంవత్సరంలోనే సత్యం మందపాటి '**అమెరికా భేతాళ కథలు**' అనే కథా సంపుటి వెలువడింది. '**తెలుగువాడు పై కొస్తున్నాడు – తొక్కేయండి**', '**చెట్టు క్రింద చినుకులు**', '**గవర్నమెంటాలిటీ కథలు**', '**మేడ్ ఇన్ అమెరికా**', '**ఎన్నారై కథలు**', '**ఎన్నారై కథలు – మరో ఆరు అమెరికా కథలు**' మొదలైనవి ఆయన ఇతర కథా సంకలనాలు. సత్యం మందపాటి వ్రాసిన '**అమెరికా భేతాళ కథలు**', '**ఎన్నారై కథలు**' , '**ఎన్నారై కథలు – మరో ఆరు అమెరికా కథలు**' మొదలైన కథా సంకలనాలు అమెరికాకు వెళ్ళబోయే వారికి దిక్సూచిలు వంటివి. చదువుల దృష్ట్యా అమెరికాకు వచ్చే వారికి ఈ కథలు కొన్ని సలహాలు – కొంత మార్గదర్శకత్వాన్ని యిస్తాయనుటలో సందేహం లేదు.

'**తెలుగువాడు పై కొస్తున్నాడు – తొక్కేయండి**', '**చెట్టు క్రింద చినుకులు**', '**గవర్నమెంటాలిటీ కథలు**', అనే కథా సంకలనాలు భారతీయ నేపథ్య ఇతివృత్తాలతో వ్రాయబడిన కథా సంకలనాలు. సత్యం మందపాటి పరిశీలన జ్ఞానం, సమాజ పరిజ్ఞానం నుండి రూపొందించబడిన కథా రత్నాల సమాహారమే ఈ కథా సంకలనాలు. ఈ దేశంలో నిరు పేదలు, నిర్భాగ్యులు, నిస్సహాయ జీవితాల పట్ల రచయితకున్న ఆవేదనకు, సానుభూతికి ఈ కథలు సాక్ష్యాలుగా నిలుస్తాయి. అక్షరాక్షరాన దేశభక్తిని నింపుకున్న కథలు ఈ కథా సంకలనాలలో ఉన్నాయి.

సత్యం మందపాటి భారతదేశంలో పుట్టి పెరిగినా అమెరికాలో ఎదిగారు. అయినా చాలా మందిలా తన నేలను ఈసడించి - నవ్వుకోకుండా ప్రేమించి, బాధపడి, గౌరవిస్తూ తన దేశం – తమ వారు కొన్ని జాడ్యాలను వదిలించుకొని బాగుపడాలన్న తపనతో ఈ కథలను వ్రాసి మెప్పించారు. ఇవి సరదా కోసమో, పేరు కోసమో వ్రాయబడిన కథలు కావు. నవ్వుతూ, నవ్విస్తూనే మనల్ని ఆలోచింపజేస్తాయి. ఈ కథలలో ఎక్కువ కథలు కల్పించినవి కావు. స్వానుభవంతో జరిగిన వాటినే కథలుగా మలిచారని ఆ కథలలోని సజీవత్వం మనకు సాక్ష్యం చెబుతుంది.

రిజిస్ట్రార్ ఆఫీసులలో జరిగే లంచాల భాగవతాన్ని ఎండగటుతుంది '**మంచం చెప్పిన లంచం కథ**' అనే కథ. ఈ కథలో రచయిత లంచంతో రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని పనులను ఎంత చక్కగా చేయించుకోవచ్చో చక్కగా వివరించి చెప్పే ప్రయత్నం చేశారు. 'లంచం ఇచ్చుట నేరము – పుచ్చుకొనుట నేరము' అని ప్రభుత్వ ఆఫీసులలో ఉండే బోర్డులే ఆయా ఆఫీసులలో జరిగే లంచాల భాగవతానికి ప్రత్యక్ష సాక్ష్యాలని ఈ కథలో రచయిత చెప్పిన తీరు బాగుంది. లంచాలు ఇచ్చేవారు ఉన్నంత కాలం, తీసుకునే వారు తప్పని సరిగా ఉంటారని ఈ కథ ఉపదేశిస్తుంది. అభివృద్ధి చెందిన



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, DELTA DENTAL, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA **and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

దేశాలలో రక్షణ శాఖ తప్ప మిగిలిన అన్ని శాఖలు ప్రైవేటు రంగంలో ఉండుట చేత, ఎన్నో కంపెనీలు వాటిని నడుపుతూ ఉండుట చేత అక్కడ లంచాల ప్రసక్తి ఉండదని ఈ కథ తెలుపుతుంది.

అవినీతి పద్మవ్యూహంలో అభిమన్యునిలా పోరాడి విజయం సాధించిన ఒక నిజాయితీ ఉద్యోగి యొక్క విజయగాథే '**నాలుగు నల్ల లారీలు – ఆరు ఎర్ర లారీలు**' అనే కథ. ప్రభుత్వ ఆఫీసులలో లంచం తీసుకోవడమనేది ఎంతటి సాధారణ విషయమైపోయిందో ఈ కథ చదివితే అర్థమవుతుంది. లంచం తీసుకోకుండా నిజాయితీగా పనిచేసే ఉద్యోగిని ఈ సమాజం ఎంత విచిత్రంగా చూస్తుందో, ఇటువంటి వ్యక్తులను సైతం లంచంగొండులుగా మార్చడానికి కొందరు అధికారులు ఎట్లు ప్రయత్నిస్తుంటారో ఈ కథ వివరిస్తుంది. ఈ కథలో రచయిత నిజాయితీ పక్షానే నిలిచి, దానికే విజయాన్ని చేకూర్చి నిజాయితీకి ఉన్న శక్తి ఏమిటో నిరూపించారు. తాను తీసుకున్న గోతిలో తానే పడిన ఒక లంచగొండి ఉద్యోగి కథే '**నాలుగో కోతి**'. లంచం ఇవ్వడానికి అంగీకరించని వ్యక్తులను ప్రభుత్వ ఉద్యోగులు ఎంతగా విసిగిస్తారో ఈ కథ చదివితే అర్థమవుతుంది. పలుకుబడికి, డబ్బుకి తలవంచి నీతిమాలిన పనులు చేసే ఉద్యోగులు చివరకు ఎలాంటి నష్టాలను పొందుతారో కూడా ఈ కథ వివరిస్తుంది. నేటి సమాజం చెడు వినకు – చెడు తనకు – చెడు అనకు అనే సూక్తులను ఆచరించాల్సిన ఆవశ్యకతను గూర్చు కూడా ఈ కథ తెలియజేసింది.

ఇండియాలోని ప్రభుత్వ బ్యాంకులలో ట్రావెలర్స్ చెక్కులు మార్చడం ఎంతటి పెద్ద ప్రహసనమో '**ఆయనే ఉంటే**' అనే కథ తెలుపుతుంది. ఇండియాలోని ప్రభుత్వ బ్యాంకులలోని ఉద్యోగులు రూల్స్, రెగ్యులేషన్స్ అనే వంకలు చెప్పి పని చేయకుండా ఎలా తప్పించుకుంటారో ఈ కథలో రచయిత చక్కగా వివరించారు. ఇలాంటి విషయాలలో ప్రైవేటు బ్యాంకులు ఎంత త్వరగా స్పందిస్తాయో కూడా ఈ కథలో రచయిత తెల్పారు. భారతదేశంలో రూపాయి విలువ పడిపోవడానికి మన ప్రభుత్వ బ్యాంకులు వ్యవహరించే తీరు కూడా ఒకానొక కారణమని ఈ కథ వివరిస్తుంది. ప్రభుత్వ ఆఫీసులలో పనిచేసే ఉద్యోగులు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవలంభించాల్సిన పద్ధతులను గూర్చి, అనుసరించాల్సిన వ్యూహాలను గూర్చి, వ్యవహరించాల్సిన లౌక్యాన్ని గూర్చి ఉపదేశిస్తుంది '**గీతోపదేశం**' అనే కథ. ప్రతి విషయంలోను అమెరికాను అనుసరిస్తూ, ప్రతి అంశాన్ని అమెరికాతో పోల్చుకుంటూ ముందుకు సాగే భారతీయ సమాజం, అక్కడి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల కలిగివుండే అంకిత భావాన్ని మాత్రం ఎందుకు అనుసరించడం లేదని ప్రశ్నించిన కథ '**హాచ్చర్యమెంటాలిటీ**'.

మన ప్రభుత్వ విధానాలు విద్యావ్యవస్థను ఏవిధంగా భ్రష్టు పట్టిస్తున్నాయో తెల్పి, మనల్ని ఆలోచింపజేస్తుంది '**సరస్వతీ నమస్థూభ్యం**' అనే కథ. విద్యా సంస్థల్ని, విద్యారంగాన్ని తమ అరిచేతుల్లో పెట్టుకొని, ప్రతిభ గల విద్యార్థులను పాతాళానికి అణగద్రొక్కుతున్న వ్యవస్థలోని చీడ పురుగులకు బుద్ధి చెప్పాలని ఈ కథ ప్రబోధిస్తుంది. సరియైన తరగతి గదులు లేక, కనీస అవసరాలు లేక, అంకితభావం గల ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ విద్యా సంస్థలు ఏవిధంగా నిర్వీర్యమైపోతున్నాయో ఈ కథలో రచయిత చక్కగా వివరించారు. అట్లే బిడ్డ పుట్టకుండానే అడ్వాన్సుల రూపంలో – ఫీజుల రూపంలో తల్లిదండ్రుల నుండి డబ్బు గుంజే ప్రైవేటు విద్యా సంస్థలను గూర్చి ఈ కథ తెల్పుతుంది. ప్రైవేటు విద్యా సంస్థలలో ఆడంబరం ఎక్కువ – అభ్యాసం తక్కువని ఈ కథలో రచయిత చక్కగా చమత్కరించారు.

సమ్మెలు, బంద్ లు పట్ల నిరసనను వ్యక్తం చేసిన మరోల కథ '**ఆకాశవీధిలో ఆపసోపాలు**'. సమ్మెలు – బంద్ లు సామాన్య ప్రజా జీవితాన్ని ఎట్లు అతలాకుతలం చేస్తున్నోయె ఈ కథ చక్కగా వివరిస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సమ్మెలు జరుగుతాయని, ఐతే అక్కడ వారు తాము చేయాల్సిన పని కంటే ఎక్కువ పని చేసి తమ నిరసనను తెలిపితే – మన వారు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఈ కథలో రచయిత పేర్కొన్నారు. 'కంచే చేనును మోసిన తీరు'గా సమ్మెలను ఆపాల్సిన ప్రభుత్వాలే, ఆ సమ్మెలను ప్రోత్సహించడమనేది ఎంతవరకు సమంజమో ఆలోచించాలని ఈ కథ మనకు కనువిప్పును కలిగిస్తుంది. ప్రజా జీవితాన్ని స్తంభింపజేసి, సామాన్య ప్రజానికానికీ ఇబ్బందులకు గురిచేసే బంద్ ల పట్ల తీవ్ర




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

నిరసనను వ్యక్తం చేస్తాయి '**జనవరి 26**', '**ఫర్ గెటిట్**' అనే కథలు. ప్రగతిపథంలో ముందుకు పోతున్న ఏ దేశాలలో లేని బంద్ అనే సంప్రదాయం మన దేశాన్ని వెనక్కి తీసుకొని పోతుందని, ఈ బంద్ లను బహిష్కరించాల్సిన రాజకీయ నాయకులే వీటిని నిర్వహించడం సిగ్గుచేటని ఈ కథ విమర్శిస్తుంది. సమాజంలో హక్కులను గూర్చి మాట్లాడే, పోట్లాడే వ్యక్తులు ముందు తమకున్న బాధ్యతలను గూర్చి తెలుసుకోవాలని సందేశాన్నిస్తుంది '**హక్కులు**' అనే కథ. హక్కులు - బాధ్యతలు పరస్పర పోషకాలనీ, వీటిలో ఒకటి లేకపోయిన మరొకటి ఉండదని ఈ కథ తెలుపుతుంది.

ప్రణాళిక బద్ధమైన ముందుచూపుతో దేశాన్ని ముందుకు నడిపించే నాయకులు ప్రస్తుతం భారతదేశానికి అవసరమని సందేశాన్నిస్తుంది '**ముందు చూపు – మూన్నాళ్ళ ముచ్చట**' అనే కథ. ముందుచూపుతో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న దేశాలను గూర్చి, అదే ముందుచూపుతో అసాధ్యాలను – సుసాధ్యాలను చేసి సంచలనం సృష్టించిన మహానుభావులను గూర్చి ఈ కథ చక్కగా వివరించింది. దేశం బాగుపడటానికి ప్రతి వ్యక్తి తాను దేశానికి ఏవిధంగా ఉపయోగపడగలమని ఆత్మావలోకనం చేసుకోవాలని ఈ కథలో రచయిత చక్కని సందేశాన్ని ఇచ్చారు.

ఖద్దరు పంచెల – కషాయ పంచెల కుటిల రాజకీయ తంత్రాన్ని విశదీకరించిన కథ '**పంచతంత్రం**'. పశు పక్ష్యాదులకు వ్యక్తుల మనస్తత్వాలను ఆపాదించి కథలను నడిపించడం తెలుగు కథా సాహిత్యానికి కొత్తేమి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రను జంతు పాత్రలకు ఆపాదించి రచయిత కథను నడిపించిన తీరు ప్రశంసనీయము. ఈ కథ చదువుతున్న పాఠకులకు ఆ కథలోని పాత్రలు ఏవరివో తెలుసుకోవడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. 'అతని కంటే ఘనుడు ఆంచట మల్లన్న' అనే సామెత మన తెలుగు ముఖ్య మంత్రులకు ఏవిధంగా వర్తిస్తుందో ఈ కథ చదివితే అర్ధమవుతుంది. కుల, మత, ప్రాంత, భాషా విభేదాలతో దేశ ప్రజలను విభజించి పబ్బం గడుపుకుంటున్న రాజకీయ నాయకులకు చివాట్లు పెడుతుంది '**విభజించు పాలించు**' అనే కథ. స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట మన రాజకీయ నాయకులు నాడు బ్రిటీషు వారు అనుసరించిన విభజించు – పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తూ, దేశ సమైక్యతకు భంగం కలుగజేస్తున్నారని ఈ కథ ఆవేదన వ్యక్తం చేస్తుంది.

దేశాన్ని దోచుకుతింటున్న రాజకీయ నాయకుల దుశ్చర్యలను '**చీమలు పెట్టిన పుట్టలు**', '**త్వమేవాహం**' అనే కథలు


THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

తెలియజేస్తాయి. రాజకీయ నాయకుల నరనరాల్లో జీర్ణించుకుపోయిన అధికార వాంఛను గూర్చి, ధనకాంక్షను గూర్చి వెల్లడిస్తుంది '**సింహాసనం**' అనే కథ. పదవీకాంక్షకై రాజకీయ నాయకుల మధ్య జరిగే స్వార్ధ పూరితమైన పొత్తులను గూర్చి '**మరణం శరణం గచ్ఛామి**' అనే కథ తెలియజేస్తుంది. భారతదేశ సాంస్కృతిక ఔన్నత్యాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఉన్నదని, కావున నేటి యువతరం చైతన్యవంతంగా ఉండాలనీ '**నలుపు – తెలుపు**' అనే కథ సందేశాన్నిస్తుంది. ప్రాణాలను పణంగా పెట్టి దేశ సైనికులు సరిహద్దులో కాపలకాస్తుంటే, దేశంలోని యువత మాత్రం ఉద్యమాలంటూ దేశ సంపదను నష్టం కలిగిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తుంది '**ఊపిరి**' అనే కథ.

తెలుగువారిలోని అనైక్యతను గూర్చి, అన్య భాషల వారిని చూసి తెలుగువారు నేర్చుకోవాల్సిన అంశాలను గూర్చి చక్కగా వివరించ చెప్పిన కథ '**తెలుగువాడు పై కొస్తున్నాడు – తొక్కేయండి**'. తెలుగువాడికి తెలుగువాడే ప్రధాన శత్రువు అని ఈ కథ తెలియజేస్తుంది. అర్ధం పర్ధం లేని ఆచారాలు – అనర్ధకమైన నమ్మకాలు – నిరర్ధకమైన సంప్రదాయలు – నిష్ప్రయోజనమైన నియమాలు మధ్య తరగతి జీవితాలను ఏవిధంగా పట్టి పీడిస్తున్నాయో '**రుక్మిణీ కళ్యాణం**', '**పున్నామి నరకం**', '**కర్మభూమి**', '**పసుపూ – కుంకుమా**' అనే కథలు వివరిస్తాయి.మనుష్యులను గూర్చి – మనవీయ సంబంధాలను గూర్చి **మనిషి**, **నీలిమ** అనే కథలు తెలియజేస్తాయి.

పగ – ప్రతీకారాల కోసం రోగుల ప్రాణాలను బలిపెడుతున్న అవినీతి డాక్టర్లను గూర్చి '**పగ – ప్రాణం**' అనే కథ తెలియజేస్తుంది. కల్తీ మందులు సామాన్య వ్యక్తుల పాలిట యమపాశాలై వారి ప్రాణాలను హరిస్తున్న తీరును కళ్ళకు కట్టినట్లుగా చెబుతుంది '**మనిషి మనిషికి మధ్య**' అనే కథ. 'వైద్యో నారాయణో హరి' అనే సూక్తికి వక్ర భాష్యం చెబుతున్న నేటి వైద్యుల తీరును ఈ కథ ఎండగడుతుంది. ఈ ప్రజా ప్రభుత్వంలో పేదవానికి వైద్యం ఏవిధంగా గగన కుసుమంగా మారిందో ఈ కథలో రచయిత చెప్పిన తీరు హర్షించదగినది. ప్రభుత్వ ధర్మాసుపత్రులలో జడలు విప్పుకున్న అవినీతి మహమ్మారిని గూర్చి నిశితంగా విమర్శించిన కథ '**మానవత్వమా – ఎక్కడున్నావ్?**'. దొంగలకు, పోలీసులకు మధ్య నండే రహాస్యానుబంధాలను గూర్చి '**చెట్టు క్రింద చినుకులు**' అనే కథ వెల్లడిస్తుంది. కనీస అవసరాల కోసం చిల్లర దొంగతనాలు చేసే దొంగల కన్నా, ప్రజలను బెదిరించి లంచాలను దండుకొనే పోలీసులే ఈ సమాజానికి హానికరమని ఈ కథ చక్కని సందేశాన్నిస్తుంది.

పేద వారిని గూర్చి మాట్లాడిన వారు - పేద వారిని గూర్చి రాసిన వారు - పేద వారిని గూర్చి ప్రసంగాలు చెప్పిన వారు అందరూ పెద్ద వాళ్ళైపోయారని, కానీ పేద వారు మాత్రం పేద వారిగానే మిగిలిపోతున్నారనే విషయాన్ని విశదీకరిస్తుంది '**నిచ్చెన**' అనే కథ. పేద వారి సమాధులపై ధనవంతులు ఆనంద సౌధాలను నిర్మిస్తున్నారని దుయ్యబడుతుంది '**సమాధుల మీద పునాదులు**' అనే కథ. ధనవంతుల పాదాల క్రింద పేదవారి బ్రతుకులు ఏవిధంగా నలిగిపోతున్నాయో ఈ కథలో రచయిత విశ్లేషించి చెప్పిన తీరు బాగుంది. ఆకలితో అలమటిస్తున్న ఆర్తులకు మెతుకు విదల్చడానికి ప్రాణం ఒప్పని వ్యక్తులు, అదే భగవంతుని కోసం ఐతే లక్షలు ఖర్చు పెట్టడానికి ఏమాత్రం వెనుకాడరని లోకం తీరును చక్కగా చెప్పిన కథ '**కృష్ణార్పణం**'.

సత్యం మందపాటి తానెరిగిన జీవితాన్ని రకరకాల జీవనస్థాయిలు, అనుభవ స్థాయిలు గల పాత్రల ద్వారా చిత్రించే ప్రయత్నం చేశారు. అవినీతి – ఆశ్రిత పక్షపాతానికి – లంచగొండితనానికి మారుపేరుగా నిల్చే ఉద్యోగులు, నీతులు చెప్పడానికే తప్ప ఆచరించడానికి పూనుకొని పెద్ద మనుష్యులు, ప్రతీకారం తీర్చుకొనే అవకాశం వచ్చినా కూడా మానవత్వంతో క్షమించే మానవతా మూర్తులు, బిడ్డలను చదువు చెప్పించలేక బాధపడే నిరుపేదలు ......ఇలా ఎన్నో పాత్రలు సజీవంగా ఈ కథల్లో సాక్షాత్కరిస్తాయి. మనం బ్రతికే సమాజం పట్ల - మన చుట్టూ వున్న పరిస్థితుల పట్ల ఎంతో కొంత అవగాహన కలిగించి, అంతో యింతో మంచికి దోహదం చేసే విషయాలు చెప్పాలన్న సదాశయంతో – చిత్తశుద్ధితో వ్రాయబడిన కథలివి. భారతీయ పురోభివృద్ధిని మనసారా కాంక్షిస్తూ సత్యం మందపాటి వ్రాసిన ఈ కథలు పాఠకులను ఆలోచింపజేస్తాయనుటలో సందేహం లేదు.

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

## భయం భయం

దివాకర్ల బాలచంద్రిక, హైదరాబాద్

భయం భయం భయం
ఎటు చూసినా భయం
తెల్లవారితే భయం
చీకటి పడితే భయం
ప్రతిక్షణం  చూస్తూ
బ్రతుకుతూ
బ్రతకాలంటే  భయం
బ్రతుకే భయం
ఆడపుట్టుకే భయం
పుట్టేది ఆడా మగా
ఆడయితే ఇక అంతే
సంగతి

పురిటిలోనే చంపాలా
పొరపాటున బ్రతకనిస్తే
పెద్దయ్యాక జీవితం ఓ నరకం
రాజకీయ భయం
నిర్భయంగా బ్రతకటానికి
రాజకీయ గుండాల
నాయకుల, వారి వారసుల
నేరాలకి అమాయకుల బలి
కబ్జాల భయం
భూమి కబ్జాలకి
నీది, నాది అనే భేదం లేదు
బలవంతుడిదే భూమి

ధైర్యవంతుడిదే నేల
ఎదురించిన వాడి గతి అధోగతి
బాంబుల భయం
గుమ్మం దాటాలన్నా,
బస్సెక్కాలన్నా,
హోటలుకెళ్ళాలన్నా
గుడికి వెళ్ళాలన్నా
సభలకి, సాంస్కృతిక
కార్యక్రమాలకి వెళ్ళాలన్నా
తిరిగి స్వంత గూటికి
చేరేదాకా విధే!
దొంగల భయం

రోడ్డు మీద నడవాలన్నా
సొమ్ములు కొనుక్కున్నా
ఇంటికి తెచ్చుకున్నా
మనుషులు ఇంట్లో వున్నా
బయటకు వెళ్ళినా
దోపిడీల దుండగాలు
దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది
కానీ నేడు దేశానికి ప్రజల
జీవితాలకి భద్రతేది?
ఎవరు ఎప్పుడో! ఎక్కడో
అదే భయం



# అవేకళ్ళు

డా. గిరిజా శంకర్ చింతపల్లి

డిసెంబర్ 10, 2010 న తను చదివిన మెడికల్ కాలేజ్ ఎభయ్యవ క్లాస్ రియూనియన్ ఆహ్వానం వచ్చింది శైలేంద్రనాథ్ శాస్త్రికి. అతను ఇండియా వదిలేసి దాదాపు నలభై యేళ్ళయింది. కాలేజ్ వాళ్ళు అసలు తన అడ్ద్రస్సు కనుక్కోగలిగినందుకే ఆశ్చర్య పోయాడు. 1959 లో తన క్లాస్ లో 150 మంది చేరారు, MBBS లో. అడపాదడపా తప్పినవాళ్ళు పోగా, వచ్చే పోయే రిఫర్డ్స్ ( గత సంవత్సరం తప్పి – ఈ ఏడు పాసయిన వాళ్ళు) కలిసి వెరసి మొత్తం మీద 150 మంది తనతో పాటు పాస్ అయ్యారు. తన క్లాస్-మేట్స్ అని చెప్పుకోడానికి మూడొందల మందన్నా వుంటారు. చాలా మంది పేర్లు గూడా మర్చిపోయాడు తను. కానీ ఈ రీయూనియన్ 1959 లో చేరినవాళ్ళకే. వాళ్ళెప్పుడు బయట పడ్డా లెక్కలేదు. క్లాస్ ఆఫ్ 59 అంటారన్నమాట. ఏభై సంవత్సరాల ఎనివర్సరీ (స్వర్ణోత్సవం అనాలా?) అని చాలా ఆర్భాటంగా చేస్తున్నారు. ఇండియాలో స్థిరపడిపోయినవాళ్ళే కాకుండా చాలా ఇతర దేశాల్లో వలస పోయిన వాళ్ళని గూడా పిలుస్తున్నారుట. ఏవో సాంస్కృతిక కార్యక్రమాలు, పిక్నిక్, హంపీ యాత్ర ఇలా యివన్నీ వున్నాయిట. శైలేంద్రాకి ఇష్టమైన శ్రీదేవి, జయసుధ, ఇత్యాది సినిమా తారలు గూడా వస్తున్నారు ... ట. సరే. అక్కినేని నాగేశ్వరరావుకి వేరే పన్లేదు కదా అని ఆయన్ని చీఫ్ గెస్ట్ గా ఎన్నుకున్నారుట.

శైలేంద్రనాథ్ శాస్త్రి 59 లో చేరి ఎక్కడా తప్పకుండా 64 లో పాస్ అయ్యి, ఓ ఏడాది హవుస్-సర్జెన్ గా చేసి, తర్వాత MD చేసి, కొన్నాళ్ళు అక్కడే పని చేసి అమెరికా వెళ్ళాడు. తన బేచ్ వాళ్ళు అమెరికాలో 30 మంది దాకా వున్నారు. రెండు సంవత్సరాలకొకసారి కలుస్తుంటారు. తనూ వెళ్ళాడు మూడు సార్లు. అందరూ ఎంత మారిపోయారో!. తను చాలా మందిని గుర్తుపట్టలేదు. అలాగే వాళ్ళు తనని గూడా. చాలా సరదాగా గడిపాడు ఆ సందర్భాలు. ఈసారి వేరు. ఇది కేవలం అమెరికా లోవున్న కాలేజీ మేట్స్ మాత్రం కాదు. 59 లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో చేరిన 150 మందీ, ఎక్కడెక్కడివాళ్ళూనూ ... కొందరు చనిపోయారుట. ఉన్నవాళ్ళు ఇన్నాళ్ళ తరవాత ఎంత మారిపోయారో? తను మాత్రం మారలేదేమిటి? నుదురు విశాల మయి (అంటే బట్ట తల...), బాగా లావెక్కాడు, హార్ట్ ప్రాబ్లం, షుగర్, కేటరాక్ట్ ... వగైరా. క్లాస్ మేట్ల పేర్లు గుర్తుకు తెచ్చు కుంటున్నాడు..అంజిరెడ్డి, అప్పిరెడ్డి, అక్బర్ సాహెబ్.. వగైరా అలా అ తో ప్రారంభించి... ఎస్ కి వస్తే, శైలేంద్రనాథ్, శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, సుజాత ... ఆపేరు గుర్తుకురాగానే ఆగిపోయాడు. ఎలావుందో సుజాత ఇప్పుడు? తనూ మారి వుంటుంది. లావె క్కుంటుందా? అలాగే చక్కని, చిక్కని జడ వుందా? తన పిచ్చిగానీ 70 యేళ్ళు వస్తూంటే ఇంకా జడ యేమిటీ? ముడివేసు కుందేమో ... తలకి రంగు వేసుకుందా? ఇపుడందరూ వేసుకుం టున్నారు కదా. ఇలా ఇలా ఆలోచించుకుంటూ, శైలేంద్ర, ఆలోచన ల్లో తేలిపోతూ, 1959 సంవత్సరానికి వెళ్ళిపోయాడు.

తను డే-స్కాలర్. సుజాత హాస్టల్లో వుండేది. మొదటి సారి చూసినపుడు ఆమెలో ఎంతో ఆకర్షణ. చక్కని పలువరసతో, సన్నని ముక్కు, తెల్లని శరీరం, నల్లని చిక్కని వదులుగా వేసుకున్న జడ, నుదుటి మధ్యలో ఎఱ్ఱటి బొట్టు. అక్కడే, అక్కడే ముక్కుకిరువైపులా తీక్షణమైన కళ్ళు.. ఆ కళ్ళు మన ప్రబంధ కవులు వర్ణించినట్లు చేప చూపుల్లా చపలంగా, లేడి చూపుల్లా భయంగా వుండేవి కావు. పులి కళ్ళలాగా తీక్షణంగా, తీవ్రంగా, వాడిగా హృదయానికి గుచ్చుకునే బాణాల్లాగా వుండేవి. పెద్ద పెద్ద కళ్ళు. శైలేంద్రనాథ్ ఆ కళ్ళని చాలా మెచ్చుకున్నాడు. మత్తెక్కిపో యాడు. ఆ కళ్ళని తన మనసుతో తాగేసి హృదయంలో దాచుకు న్నాడు. శ్రీ వక్షాంకుడిలాగే, ఆ అక్షుల్ని తన వక్షంలో. ఇద్దరి పేర్లూ ఎస్ తో మొదలైనవి గనక లాబ్ లో, లెక్చర్ డేమోనిస్ట్రేషన్ లో ఒకే చిన్న గ్రూప్ లో కలిసేవారు. ఎక్కువ మాట్లాడుకోలేదు. క్లాస్ లో మాత్రం ఎదురెదురుగ్గా కూచున్నప్పుడు కళ్ళు, కళ్ళు కలిసేవి. తను తన కళ్ళని తిప్పుకోలేకపోయేవాడు. కాని ఆశ్చర్య మేమిటంటే సుజాత కూడా కళ్ళు తిప్పేది కాదు. కళ్ళల్లోకి తీక్షణం గా చూసేది. రెండో సంవత్సరం లో తను స్పోర్ట్స్ రిప్రజంటేటివ్ గా వున్నాడు. స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ కి బిజీ గా వుండి గేటు దగ్గిర వచ్చిన అతిధుల్ని ఆహ్వానిస్తూంటే, హటాత్తుగా " శైలూ " అని

ఆడ గొంతుక పిలుపు వినవచ్చింది. తనని, తన సన్నిహితులు మాత్రమే శైలూ అంటారు. ఇంట్లో అలాగే పిలుస్తారు. కానీ యింతవరకూ ఏ అమ్మాయీ తనని అలా పిలవలేదు. తిరిగి చూస్తే "సుజాత". అవేకళ్ళు, అదే చూపు, అదే చిరునవ్వూ. "శైలూ" మళ్ళీ. శైలేంద్ర మూర్ఛ పోయినంతపనైంది. ఆ సాయంత్రం చాలా సహాయం చేసింది. కాఫీలూ, టిఫిన్లూ సప్లై చేస్తున్నప్పుడు చేతు లు తగిలాయ్. ఒక్కసారి కాదు. చాలాసార్లు తగిలాయి. తన ఉద్దే శంలో అది యాదృఛ్ఛికం కాదు. అంతా అయిపోయాక హాస్టల్ కి వస్తే మంచి కాఫీ ఇస్తాను అని మధురంగా పిల్చింది.

ఒకసారి ల్యాబ్ లో తను ఏదో వేడి బీకర్ తో పని చేస్తూంటే చెయ్యి కాలింది. పక్కనేవున్న సుజాత తన చేరుమాలు ఇచ్చింది. చాలా ఆశ్చర్యం, సంబరం కలిగాయి. దాన్ని తనదగ్గిరే వుంచుకోవాలా, లేక తిరిగి ఇచ్చెయ్యాలా అని చాలా మథన పడ్డాడు. ఉంచుకోమని చాలా గట్టిగా మనస్సు చెప్పింది. "ఆమె ఏమనుకుంటుందో?" అని" చివరికి తిరిగిచ్చి థాంక్స్ అని జడ్డిగా చెప్పాడు. ఆమె అదే చిరునవ్వుతో సమాధానం చెప్పింది.

లేడీస్ హాస్టల్ డే కి కొంతమంది డే-స్కాలర్స్ ని అతిధులుగా పిలిచేవారు. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం లో శైలేంద్రా ని మరెవరో పిల్చారు. తీరా అక్కడికి వెళ్ళాక, తను కనబడి, "అసలు నేను పిలుద్దామనుకున్నాను. గీత అడ్డంపడింది " శైలేం ద్రా కి అందులో ఏమైనా సందేశం ఉందా అని అనుమాన మొచ్చింది. ఒక రోజు ఏదో సంభాషణలో వూళ్ళో రాజ కపూర్ సినిమా వుందనీ , అతడు తన అభిమాన హీరో అనీ , ఆరోజే మొదటాటకి వెళ్తున్నాననీ చెప్పాడు. విశ్రాంతి సమయంలో చూస్తే సుజాత కనిపించింది. అదే చిరునవ్వు ... అదే తీక్షణమైన చూపూ, అవే కళ్ళూ ...

రాను రాను చాలా చనువుగా, "శైలూ" అని పిలుస్తూ సరదాగా దాపరికం లేకుండా మాట్లాడుతుండేది. ఇలా చాలా కాలం జరిగింది. ఐదో సంవత్సరంలోకి వచ్చారు. మనసు విప్పి మాట్లాడు కోకపోయినా తను ఆ అమ్మాయిని మర్చిపోలేకుండా వున్నాడు. రాత్రింబగళ్ళూ గుర్తుకొస్తుంది. ఇంకొక సంవత్సరంలో ఎక్కడికెళ్ళి పోతుందో? వాళ్ళది తిరుపతి. అక్కడికి పోస్ట్ గ్రాద్యుయేషన్ కి


Livingston Pediatrics

You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

పెళ్ళిపోతుందేమో? **ఆలస్యాద్ అమృతం విషం** . శైలేంద్ర ఉండబట్టలేక ఒక రోజు కాలేజీలో వేపచెట్టుకింద అడిగాడు, "మీరు నాతో చనువుగా వుంటున్నారనుకుంటున్నాను. దానికి కావలసిన ఆధారాలు నా మనసులో చాలా వున్నాయి. అది నేను "ప్రేమ" అని అర్థం చేసుకుంటున్నాను, తప్పా? " "ప్రేమ కాదు" పిడుగుపడింది, శైలేంద్ర నెత్తి మీద. "మరి సోదర ప్రేమా?" "కాదు". తనెంత పొరబాటు చేశాడు. అందరిలాగానే తనుగూడా చనువుని, స్నేహాన్ని ప్రేమగా అపార్థం చేసుకున్నాడు. ఆ తర్వాత ఏం మాట్లా డుకున్నారో అతడికి గుర్తు లేదు. సారీ చెప్పినట్లు మగతగా గుర్తుంది. నాలుగైదు రోజులు గడ్డం పెంచుకుని సినిమాలు చాలా చూశాడు. వారం తర్వాత కాలేజీ ఆవరణలో మళ్ళీ ఇద్దరూ కలిశారు. మళ్ళీ అదే చూపు. అవేకళ్ళు. ఒకనెల రోజులైనాక "హాస్టల్ కి రండి. కాఫీ ఇస్తాను" అంది. ఆ సాయంత్రం, మనసు పరిపరి విధాల ఒద్దంటున్నా వెళ్ళాడు. కాఫీ తాగుతూ, హాస్టల్ బయట గార్డెన్ లో కూచొని మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. తను ఏదో అంటే, సుజాత నవ్వుతూ, "ఏమిటీ ఆమాట? చెంబుల్లాగా?" అని మళ్ళీ నవ్వింది చెంబు అనే మాట ఆరోజుల్లో కాలేజీలో బ్రాహ్మల్ని వెక్కిరించడానికి వాడే మాట. అంటే బ్రాహ్మలు చెంబు తీసుకొని యాయవారం ...

ఆ చనువు అలా పెరిగి పెరిగి చివరికి ఇద్దరికీ అది పరస్పరప్రేమ అని బాఘా తెలిసిపోయింది. పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కొన్నాళ్ళకి, శైలేంద్ర ఊళ్ళోవున్న తన తలిదండ్రులకి చెప్పాడు.సుజాత హాస్టల్ లో వుంటుంది. వాళ్ళ అమ్మా నాన్నా తిరుపతిలో వుంటారు. కాబట్టి ఆమె సంగతి వాళ్ళకి తెలియడం కష్టం. ఇతను వూళ్ళోనే వుంటాడు. ఎవరైనా తనూ,సుజాతా కలిసి తిరిగిన విషయం యింట్లో చెప్పేదానికంటే, తనే ముందస్తుగా చెప్తే తంటా వుండదని ఆ పంజేశాడు. పైగా ఇంట్లోవాళ్ళు తప్పకుండా హర్షిస్తారని అనుకున్నాడు " అంత అందమైన అమ్మాయిని అందునా డాక్టర్ని ఎన్నుకున్నందుకు". కాని తను అనుకున్నట్లు జరగలేదు. రసాభాసయ్యింది. తన నాన్న గోలగోల చేసి, సుజాతా వాళ్ళింటికివెళ్ళి ఆమె తల్లితండ్రులతో ఎదేదో మాట్లాడాట్ట. వెంటనే హుటాహుటిని, సుజాతకి తిరుపతి నించి పిలుపు వచ్చింది. పర్యవసానం. హవుసర్జెన్సీ కాకుండానే తిరుపతికి బదిలీ చేయించారు. ఆ తర్వాత ఉత్తరాలు రాసుకున్నారు. తను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు, హైదరాబాదు లోనే. ఆమె తిరుపతిలో చేసింది. రెండు మూడు సార్లు ట్రై చేశాడు స్నేహితుల పెళ్ళిళ్ళలో కలుసుకోవాలని. కానీ ఆమె రాలేదు. వుత్తరాలు మాత్రం ఏమీ జరగనట్టు ప్రేమతోనే వుండేవి. ఒకసారి


## RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**

తను పని కల్పించుకొని తిరుపతికి వెళ్ళి నప్పుడు హాస్టల్ కి వెళ్ళి కలిశాడు. ఇపుడు పేరు మారింది " సుజాతా రెడ్డి " కాఫీ తెప్పించింది. సరదాగానే మాట్లాడింది. అదే చిరునవ్వు ... అవే కళ్ళు ... తను వెళ్ళీ వాళ్ళ నాన్న అమ్మలతో మాట్లాడాడు. తన తండ్రి చేసిన అల్లరికి క్షమాపణ చెప్పాడు. చాలా మర్యాదగా మాట్లాడారు. చివరికి చావు కబురేంటయ్యా అంటే, పెళ్ళికన్న శైలేంద్రా ఆత్మహత్య బెటర్ ఆప్షన్ అని. తాత్పర్యం తేటతెల్ల మయ్యింది. శైలేంద్ర ఇరకాటంలో పడ్డాడు. కింకర్తవ్యం? తనేమో పుట్టింట్లో అమ్మా నాన్నా చాటు బిడ్డ. అమ్మాయి. తను బయటికి రాదు. వాళ్ళింట్లో **నో**. వీళ్ళింట్లో నోనో. ఒకటే మార్గం "లేవదీసుకుపోవడం" సుజాత విషయంలో అది అసంభవం.

రోజులు దొర్లిపోతున్నాయి. శైలేంద్ర అమ్మ మంచం బట్టింది. గుండెజబ్బు. చావు బతుకుల్లో వుందన్నారు ఆమె కోరిక మేరకు వాళ్ళ నాన్న నోటీసులో వున్న అమ్మాయిల చిట్టా లో మొట్టమొదటి పేరు ఎంచుకుని రూపా అనే మెట్రిక్యులేషన్ పాస్ అయిన అమ్మాయిని చేసుకున్నాడు. పెళ్ళి శుభలేఖ సుజాతారెడ్డి కి పంపించాడు. ఘాటుగాతనని తిడుతూ, తను ఎంత పిరికివాడో వగైరా, వగైరా రాసింది. తన పెళ్ళైన మూణ్ణెల్లకి సుజాత పెళ్ళి ఆహ్వానం వచ్చింది. ఆ తరవాత త్వరలోనే తను అమెరికా వచ్చాడు.

శైలేంద్ర ఆలోచనల్లోనించి తేరుకుని వర్తమానంలోకి వచ్చాడు. ఎలా వుంటుందో ఇప్పుడు? తను గుర్తు పట్టగలడో లేదో? ఏదిఏమైనా నేంటాగ్స్ వుంటాయి కదా అని ధైర్యం చెప్పుకున్నాడు. అనుకున్న రోజు రానే వచ్చింది. శైలేంద్రా, రూపా హోటల్ లో దిగారు. ఆ సాయంత్రం రిసెప్షన్, గెట్ టుగెదర్. తరవాత సాంస్కృతిక కార్యక్రమాలు. అందరూ వస్తున్నారు. ఒకడు వచ్చి నేం ట్యాగ్ చేత్తో కప్పి, " నన్నుగుర్తు పట్టావా?" అన్నాడు. శైలేంద్ర " లేదన్నాడు. "నేను చిన లక్ష్మన్నని.". "బాగా ఎదిగావు పెద్ద లక్ష్మన్నలాగున్నావు" అని జోకాడు శైలూ. తనలాగే అందరూ మారారు. ఆడవాళ్ళందరూ తలకి నల్ల రంగు పూయటం మూలాన వారి వారి భర్తల రెండో భార్యల్లాగా కనిపిస్తున్నారు. శైలేంద్ర కళ్ళు మాత్రం ప్రవేశ ద్వారం మీదే వున్నాయి. అరగంట ... గంట అయిపోయింది. బార్ కట్టేస్తున్నట్లు అనౌన్స్మెంట్ దానితోపాటే అందర్నీ లోపలికి రమ్మని పిలుపులూ వస్తున్నాయి. తను చాలా డిస్సపాయింట్ అయ్యాడు. ఇంతలో ఎవరో ఒకామె నీలం చీరె అదే రంగు జాకెట్టూ తల చుట్ట చుట్టుకొని అందులో రెండు ఎఱ్ఱమందారాలు పొదిమి, పక్కన తెల్లని ఆజానుబాహుడైన ఒకాయన (వాళ్ళాయన కాబోలు) తో వస్తోంది.. కొంచెం లావుగా వుంది ... చామన చాయగా వుంది (సుజాత అయితే నల్లబడింది అనుకున్నాడు) వయసు ప్రభావం కనిపిస్తోంది. ఆశ చిగురించింది శైలూకి. ఒకవేళ ఈమే కాదుకదా?

ఇంతలోకే ఆమె తనదగ్గరికే సూటిగా గా వచ్చిఆగింది. నేం ట్యాగ్ కి చెయ్యి అడ్డంపెట్టి, "నేనెవరో చెప్పుకోండి?" అంది. శైలూ ఆమె శరీరం లోని కళ్ళనుమాత్రమే చూస్తూ, అవే కళ్ళు, అదే తీక్షణం, అదే తీవ్రత, ఆకర్షణ , "సుజాత" అన్నాడు. సుజాత చెయ్యి తీసింది. నేం ట్యాగ్ కనిపించింది " సుజాతా వి. రెడ్డి "అని ఉంది. మొగుడిపేరు గూడా వుందన్నమాట. అతన్ని పరిచయం చేసింది. రూపాని పరిచయం చేశాడు వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటున్నారు.

సుజాత అంది " ఎట్లా వున్నారు, చెంబులు? నన్నెట్లా గుర్తు పట్టారూ? నేను చాలా మారిపోయానుకదూ? లావెక్కాననీ నల్లబడ్డాననీ అంటారు నన్ను చూసినవాళ్ళు . చాలమంది గుర్తేపట్టలేకపోతున్నారు"

శైలేంద్ర ... కాదు శైలూ మనసులో అనుకున్నాడు. "అవే కళ్ళు. అవి నావి. నా హృదయాంతరాంతాల్లో దాచుకున్నవి. మిగిలినవేవీ నేను చూడక్కర్లేదు"

---

## తెలుగు జ్యోతి పాఠకులకు ఒక విజ్ఞప్తి

ఎంతోకాలంగా తెలుగు జ్యోతి లో మన దేశంలో, మన రాష్ట్రంలోవున్న సమస్యల్నీ, వాటికీ ప్రభుత్వ పరంగా జరుగుతున్న జరగవలసిన మార్పుల గురించి వివరాలతో రెఫరెన్సులతో సహా వ్రాస్తున్న డా . గవరసాన సత్యనారాయణ గారు, "మన దేశంలో, రాష్ట్రంలో సమస్యల పరిష్కారంలో ఎన్.ఆర్.ఐ., విదేశాంధ్రులు లు ఎలాంటి పాత్ర వహించాలి, వారు చేయగల సేవ ఏమిటి" అన్న విషయం గురించి సూచనలు కోరుతున్నారు. ఆసక్తి వున్న వారు దయచేసి డాక్టరు గారికి వారి సూచనలు ఈమెయిలు ఇవ్వండి. Email: gsn.glp@gmail.com

# For the if in life®



Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance

Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance



**George Joseph**
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378

**MetLife®**

**One Blue Hill Plaza, 2nd Floor**
**P.O Box 1666, Pearl River, NY 10965**
**www.joseph.metlife.com**

**Tel. : 845-620-3115**
**Cell. : 845-323-3666**

Get a Quote FREE

Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

## అందరికి ఇళ్ళు

డా. గవరసాన సత్యనారాయణ

'కడుపు నిండా కూడు, కట్టుకోవటానికి బట్ట, తలపై గూడు' ఉండాలని అందరు కోరుకుంటారు. బీదదేశమైన భారత దేశములో 'గుడిసె ఉంటే చాలు' అనుకునేవారు చాలామంది ఉన్నారు. అగ్నికి ఆహుతి అయే గుడిసెలు కడితే ఓట్లు పడవని, రాజకీయ నాయకులు, సిమెంటురేకులతో ఒంటిగది ఉన్న ఇళ్ళను కట్టిస్తున్నారు. ఏమి కట్టినా లంచాలు వస్తాయి కాబట్టి 'ఒంటిగదిలో ఎలా కాపురం చేస్తారూ?' అని ఆలోచించకుండా ఒంటిగది ఇళ్ళను ఆఫీసర్లు కడుతున్నారు. భారతదేశపు పల్లెల్లో 20.7 శాతము పూరిళ్ళు , పట్టణాల్లలో 4.3 శాతము పూరిళ్ళు ఉన్నాయని 2011 సంవత్సరములో చేసిన సెన్ససు ప్రకారము తేలింది. పల్లెల్లో 3.4 శాతము అద్దె ఇళ్ళు అయితే, పట్టణాల్లలో 27.5 శాతము ఇళ్ళు అద్దెకు ఇస్తున్నారు. అమెరికాలో ఇల్లు కావాలి అనుకునేవారు, బేంక్ ద్వారా ఇంటిని తనఖా పెట్టి, ఇంటి ఖరీదులో కనీసము పది శాతము చెల్లించి, ఇంటిని స్వంతము చేసుకుంటున్నారు. అమెరికన్ హౌసింగ్ సర్వే వారిచ్చిన లెక్కల ప్రకారం 50.7 శాతం ఇళ్ళలో స్వంతదార్లు ఉండగా, 29.3 శాతం ప్రజలు అద్దె ఇళ్ళల్లో నివసిస్తున్నారు, 10.1 శాతం ఇళ్ళు ఖాళీగా ఉన్నాయి. అమెరికాలో అయినా భారతదేశములోనైనా సొంత ఇల్లు అందరికి ఉండదని తెలుస్తోంది. భారతదేశములో బీదవారు ఇల్లు లేకపోతే బంధువల ఇళ్ళళ్ళలోనో, సత్రములోనో, గుడిలోనో ఉంటారు. అమెరికాలో అయితే ఇల్లులేని వారిని "హోమ్-లెస్" గా పరిగణించి, తక్కువగా చూస్తారు. "ఇల్లు కట్టిచూడు - పెళ్ళి చేసి చూడు" అన్నది తెలుగు సామెత. అమెరికాలో ఇల్లు కట్టవలసిన పనిలేదు. కట్టిన ఇళ్ళు రెడీగా అమ్మకానికి ఉంటాయి. భారత దేశములో ఇళ్ళు కట్టాలి అంటే, పునాది వేయాలి, సూపర్ స్ట్రక్చరు కట్టాలి, పైకప్పు పెట్టాలి. అమెరికాలో కాంట్రాక్టరు చేస్తే, ఇండియాలో ఇంటి యజమానియే అన్నీ చేయాలి. అందుకనే ఇల్లు కట్టడం కష్టం. తెలివైనవారు, డబ్బున్నవారు కట్టిన ఇళ్లల్లో అద్దెకు ఉంటున్నారు. అమెరికన్ డ్రీం లో 'సొంతఇంటిలో ఉండటం' ఒకటి. అందుకే అమెరికాలో చట్టాలు అన్నీ ఇళ్ళు స్వంతముగా ఉండాలి


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

అన్న ప్రాతిపదికతో రూపొందాయి. భారతదేశములో బీదలకు ప్రభుత్వమే ఇళ్ళు కట్టాలి! లేకపోతే వైరా మండలంలో ని సిరిపురం (కనకగిరి) గ్రామపంచాయతీలో **"ఇళ్ల స్థలాలకోసం పోటాపోటీ ధర్నాలు"** నిర్వహించినట్లు చేయాలి. ఈ వ్యాసకర్త 1985 సంవత్సరములో, కేన్సరు వ్యాధి నివారణ శిబిరాలు నిర్వహిస్తున్న రోజులలో, ఏజెన్సీలో ఉన్న(పాడేరు దగ్గర) పల్లెలో ఎంత మందికి కేన్సరు ఉందో మా బృందము పరీక్ష చేసింది. ప్రభుత్వము వారు కట్టిన పక్కా ఇళ్ళను అక్కడ చూసాము. ఆపల్లెను చేరుకోవాలి అంటే, నడకను కొండ ఎక్కాలి. ఇల్లు కట్టడం ఎంత కష్టమో అపుడు తెలిసింది.

భారతదేశములో సిమెంటు ఇటుకలతో కట్టిన ఇళ్ళు, పెంకు టిళ్ళూ, పూరిళ్ళు ఉన్నాయి. ఇటీవల బహుళ అంతస్తుల అపార్టుమెంట్లు కట్టి అమ్ముతున్నారు. బీదలు పూరిళ్ళలోనే ఉంటున్నారు. భారతదేశములో ఇల్లు కట్టేముందు పంచాయతీ వారి లేదా మునిసిపాలిటీ వారి అనుమతి ఉండాలి. లంచాలు తీసుకొని అనుమతి ఇవ్వటం అన్నది సర్వసాధారణం. అనుమతి ఇచ్చే ముందు కట్టబోయే ఇంటికి మంచినీటి వసతి ఉందా, మురికి నీరు పోవుటకు ఏమి చేసారు? ఇంటినుండి వచ్చే చెత్త తొలగించుటకు ఏర్పాటు చేసారా? ఇంటికి రావటానికి, పోవటానికి దారి ఉందా? ఇంటిలో మరుగుదొడ్డి ఉందా? అన్న ప్రశ్నలు అడగరు. అడగమని చట్టము చెప్పదు. పంచాయతీ వారు, మునిసిపాలిటి వారు, లంచాలు ఆశించి, పట్టించుకోరు. పైగా అనుమతి లేకుండా కట్టిన ఇళ్లను ఓ అయిదారు సంవత్సరాల తరవాత గవర్నమెంట్ వారు కొన్ని వేల జరిమానా (ఆఫీసర్లు కొన్ని వేల లంచం) తీసుకుని క్రమబద్దీకరిస్తారు. అంటే అప్పటిదాకా ప్రభుత్వ రికార్డుల్లో అక్రమ కట్టడంగా వున్నది, రాత్రికి రాత్రే సక్రమ కట్టడంగా మారి పోతుందన్న మాట. మరుగు నీరు పోయే సదుపాయం వున్నదా లేదా? రోడ్డు పక్కన తగినంత ఖాళీ ప్రదేశం వదిలేరా లేదా అన్న ప్రశ్నలు ఎవ్వరూ అడగరు. బహుళ అంతస్తుల అపార్టుమెంట్లు అయితే వాళ్ళు వదిన నీరంతా రోడ్డు మీదే వుంటుంది. వాళ్ళు విసిరే చెత్త ఆ రోడ్డు పక్కనే నీళ్ళలో తేలుతూ వుంటుంది.

**పూరిళ్ళు:** ఆకులతో కట్టిన ఇళ్ళు, గడ్డితో పైకప్పు వేసిన ఇళ్ళు, మట్టితో కట్టిన ఇళ్ళు చాలా చోట్ల, ముఖ్యం గా పల్లెల్లో కనిపిస్తాయి. ఇవన్నీ పరుశురామ ప్రీతికి గురి అయ్యేవే! వాటికి బదులు పక్కా


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

ఇళ్ళను ఎందుకు కట్టకూడదు? గడ్డితో కట్టిన ఇళ్ళు భారత దేశములో తక్కువగా కనిపిస్తాయి. ఆకులతోనే కట్టిన ఇళ్ళు కనిపిస్తాయి. ప్రపంచములో చాలచోట్ల గడ్డి ఇళ్ళు కనిపిస్తాయి. అగ్ని ప్రమాదమువల్లన పూరిళ్ళకు ఇన్సూరెన్సు దొరకదు. ప్రభుత్వము తలచుకొంటే పూరిళ్ళకు బదులు పక్కా ఇళ్ళను కట్టవచ్చును. ఏపార్టీవారు కూడా తమ మేనిఫెస్టొలో ఇళ్ళ గురించి ప్రస్తావించరు. బీదరికమును నిర్మూలిస్తాము అని చెపుతారు కాని, ఇళ్ళ గురించి మాట్లాడరు. ప్రతి పల్లెలో వంద ఇళ్ళు, ప్రతి పట్టణములో వేయి ఇళ్ళు కడతామని చెప్పినవారికే ఓట్లు వేస్తాము అని ప్రజలు చెపితే , ప్రజాప్రతినిధులు ప్రభుత్వముచేత ఇళ్ళు కట్టించగలరు.

**బస్తీ వాడల్లో లో బీదవారి ఇళ్ళు** : పల్లెల్లో ఉద్యోగాలు లేక పట్టణాలకు వలస పోతున్నారు. పల్లెలనుండి వచ్చిన వారికి ఇళ్ళు ఎక్కడ ఉంటాయి? వీరందరు చవకగా అద్దెకు దొరికిన, పల్లెలను పోలిన, బస్తీలలో (స్లమ్స్)లో ఉంటున్నారు. వీరికి మంచినీటి సదుపాయము ఉండదు. మరుగుదొడ్లు ఉండవు. మురికినీరు పోవటానికి డ్రైన్లు ఉండవు. ఇంటి మీద ఇళ్ళు ఉండి, నడవటానికే చోటు ఉంటుంది. వైద్యసదుపాయము ఉండదు. విద్యాసదుపాయం ఉండదు. ఇన్ని కష్టాలు ఉన్నా 'బ్రతికి ఉంటే బలుసాకు తిన వచ్చు' అని ఉద్యోగం కోసం, పట్టణాలకు వలసపోతున్నారు.

**'పురా' (PURA) అనే పథకము:** పల్లెల నుండి పట్టణాళ్ళకు వలస పోకుండా ఆపాలని, ప్రభుత్వము చాలా సంవత్సరాల నుండి ప్రయత్నము చేస్తూనే ఉంది. స్వాతంత్ర్యము వచ్చి 66 సంవత్సరాలు గడిచినా పల్లెల నుండి ప్రజలు పట్టణాళ్ళకు వలస పోతూనే ఉన్నారు. పట్టణాల్లో ఉండే వసతులు, సదుపాయాలు పల్లెల్లొ లేవని గ్రహించి మాజీ భారత అధ్యక్షుడు అబ్దుల్ కలాం గారు "**పట్టణాల్లలో ఉండే వసతులు పల్లెల్లో పెడితే**" బాగుంటుందని 'పురా' (Provision of Urban amenities in Rural Areas) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని, కేంద్ర ప్రభుత్వము, 'మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్" వారి చేతుల మీదుగా ఆచరణలో పెట్టాలని నిర్ణయించింది. పల్లెలకు రహదార్లు, కంప్యూటర్ల వాడకం, ప్రజల విజ్ఞానాన్ని పెంచి, తద్వారా ఆర్ధికాభివృద్ధిని సాధించటం **'పురా'** కార్యక్రమము ముఖ్యోద్దేశము. పైలెట్ ప్రోజెక్ట్ వల్ల వచ్చిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, పన్నెండవ పంచవర్ష ప్రణాళికలో 'పురా' కార్య క్రమాన్ని ఆచరణలో పెట్టాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. 'ఇందిర ఆవాస్ యోజన' అనే పధకము క్రింద ఆంధ్రప్రదేశ్ లో పల్లెల్లో, ఇళ్ళను కట్టారు. ఆంధ్రప్రదేశ్ లో రెండు లక్షల 24 వేల ఇళ్ళు కట్టినట్లు "మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్" వారి లెక్కలు చెపుతున్నాయి. ఇవి కాకి లెక్కలో, లేదా నమ్మదగినవో చెప్పటం కష్టము.

ఏదైనా ప్రోజెక్టు కట్టేటపుడు, అధికార్లకు, ప్రజాప్రతినిధులకు, 'ప్రాజెక్టులలో పనిచేసేవారికి ముందే ఇళ్ళు కట్టాలి' అని ఎందుకు తోచదు? ఆనకట్ట కట్టాలి అంటే కొన్ని ఊళ్ళు, ఇళ్ళు మునిగిపోతాయని ముందే తెలుస్తుంది గదా? పల్లపుప్రదేశాలలో ఉన్న ఊళ్ళు మునిగక ముందే, ఎత్తైన ప్రదేశములో ఇళ్ళు కట్టాలి. ఆతరువాత ఆనకట్ట కట్టాలి. పారిశ్రామికవాడను నిర్మించేముందు, పరిశ్రమలో పనిచేసే వారితోపాటు, వారిళ్ళల్లో పనిచేసేవారికి కూడా ఇళ్ళు కట్టాలి. ప్రోజెక్టులవల్లన భూమి కోల్పోయినవారికి, ఉపాధి కోల్పోయినవారికి ప్రభుత్వమువారు ఏమిచేయాలో చెప్పే శాసనము "**ది రైటు టు ఫెయిరు కాంపెన్సేషన్ అండ్ ట్రాన్స్పరెన్సి ఇన్ లేండ్ ఎక్విజషన్, రిసెట్టుల్ మెంటు ఆక్టు అండ్ రిహేబిలిటేషను**" ఆక్టు (LARR)ను 2013 సంవత్సరములో పార్లమెంటు ఆమోదించింది. ఈ శాసనము వల్లన బీదవారికి, భూములు కోల్పోయినవారికి న్యాయము జరుగుతుందని ఆశిద్దాము.

**అన్ని హంగులు ఉన్న పల్లెలు:** మంచినీటి సదుపాయము, ప్రతి ఇంటిలోను మరుగుదొడ్లు, పిల్లలు ఆడుకోవటానికి స్థలాలు, పశువులు ఉండటానికి అనువైన చోట్లు, విశ్రాంత సమయాలలో చదువుకొనుటకు గ్రంథాలయాలు, ఊరిమధ్య కొలనులు, ఊరిలో వారికి ఉద్యోగాల కోసం నేర్పే శిక్షణాలయాలు, కూలీలకు పనికల్పించటం, సభలు పెట్టుకోవటానికి, నాటకాలు వేయుటకు ఊరిబయట స్థలం మొదలగునవి పల్లెలలో ఏర్పాటుచేయాలి. ప్రభుత్వమువారు ప్రస్తుతము కడుతున్న ఇళ్ళసముదాయాలలో ఈసదుపాయాలు లేవు. పదివేలజనాభాకు పైబడి ఉన్న పల్లెలు భారతదేశములో నాలుగువేలు ఉన్నాయి. ఆయా ఊళ్ళలో ఊరికి వంద చొప్పున ఇళ్ళు కట్టాలి అంటే ప్రభుత్వమువారు ఇంటి నిర్మాణకంపెనీని (Rural housing corporation) ఏర్పాటు చేయాలి. ఇళ్ళకు వచ్చేరిపేర్లు చేయుటకు, ఆ ఇళ్ళల్లో ఉండేవారికి

సదుపాయాలు ఏర్పాటు చేసే బాధ్యతలను, ఆకంపెనీకు ఇవ్వాలి. పట్టణాల్లో కూడా ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని ఏదైనా ఒక కంపెనీ (Urabn housing corporation)కి ఇవ్వాలి. ఆకంపెనీకి కూడా పైన పేర్కొన్న బాధ్యతలను ఇవ్వాలి.

**అందరికీ ఇళ్ళు ఉండాలా?:** జనాభా పెరిగిపోతున్నది. పల్లెప్రజలు పట్టణాలకు వలసపోతున్నారు. ఈ రెండు కారణాలవల్లన పల్లెల లో, పట్టణాల్లలో బీదవారికి ఇళ్ళు కట్టాలి. మధ్యతరగతి కుటుంబాలకు భారత జీవిత భీమా సంస్థ (LIC) వారు ఋణాలను ఇచ్చి కొత్త ఇళ్ళను కట్టించవచ్చును. డబ్బు ఉన్నవారు కొత్త ఇళ్ళను కట్టించగలరు. బీదవారికి ఇళ్ళు ఎలా? అమెరికాలో, 2011 సంవత్సరములో, 15.9 శాతము బీదవారిగా పరిగణింపబడితే, 2010 సంవత్సరములో, భారతదేశములో 32 శాతము బీద వారుగా లెక్కిస్తున్నారు. అమెరికాలో బీదవారికి 43 శాతము ఇళ్ళు సొంతము. భారతదేశములో బీదలకు ఇళ్ళు లేవు. భారత దేశములో బీదలకు ఇళ్ళు కట్టుటకు రకరకాల ప్రభుత్వపథకాలు ఉన్నాయి. ఈపథకాలు కాగితంపై చూడటానికి అందముగా కనిపించినా, ఆచరణలో కనిపించవు. బీదలకు ఇళ్ళు అవసరమని అధికారులకు, నేతలకు తెలిసినా పట్టించుకోరు.

ఆర్థికస్థితితో నిమిత్తము లేకుండా అందరికి ఇళ్ళు ఉండాలి. అందరికి ఇళ్ళు ఉన్నపుడే “**సర్వే జనా సుఖినోభవంతు**” అన్న వాక్యము నిజమవుతుంది.

**References:**


1. American Housing Survey (AHS) 2011, http://www.census.gov/housing/ahs/
2. Census of India 2011. http://www.censusindia.gov.in/2011census/hlo/hlo_highlights.html
3. 74 million Indians have no home to celebrate this holiday season. http://habitatindia.in
4. Five largest slums. http://www.ibtimes.com/5-biggest-slums-world-381338
5. http://www.thehindu.com/news/national/karnataka/the-15-musthave-basic-amenities-in villages/article5234345.ece#.Ulx9Wubh30U.email
6. Poverty in America. http://www.census.gov/prod/2012pubs/acsbr11-01.pdf
7. Poverty in India. http://en.wikipedia.org/wiki/Poverty_in_India
8. Providing Urban Amenities to Rural Areas. http://en.wikipedia.org/wiki/Providing_Urban_Amenities_to_Rural_Area
9. Houses in rural areas in India. http://rural.nic.in/sites/downloads/budget/Outcome_Budget_2013_14Eng.pdf10.
10. ఇళ్ల స్థలాలకోసం స్టేజీ పినపాకలో పోటాపోటీ ధర్నాలు. Published: 06-11-2013 04:46 AM in Andhra Jyothi.
11. Progress in India: New Legislation to Protect Persons Internally Displaced by Development Projects. http://www.brookings.edu/blogs/up-front/posts/2013/10/21-india-displacement-cernea



CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time